విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 20-03-2025 | సంపుటి : 11 | సంచిక : 64 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# బిల్‌గేట్స్‌తో ముగిసిన చంద్రబాబు భేటీ




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటం కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీల అధిపతులను కలుస్తున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌తో భేటీ అయ్యారు. ఢిల్లీలో వీరిద్దరూ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్, ఏపీ ప్రభుత్వం మధ్య కీలక ఒప్పందాలు జరగాయి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ ఏపీకి సహకారం అందించడానికి ఒప్పుకుంది. వీటికి సంబంధించిన అంశాలపై గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఏపీ ప్రభుత్వ అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చు కున్నారు .దాదాపు 30 ఏళ్ల క్రితం తొలిసారి చంద్రబాబు నాయుడు, బిల్స్‌గేట్స్‌ను కలవాల నుకున్నారు. అందుకు బిల్‌గేట్స్ కార్యాలయం నుంచి నో అనే సమాధానం వచ్చింది. అయినా చంద్రబాబు పట్టువదలని విక్ర మార్కుడిలాగా మళ్లీ మళ్లీ ప్రయత్ని ంచారు. అప్పుడు ఓ చిన్న అవకాశం దొరికింది. బిల్‌గేట్స్ కేవలం 10 నిమిషాలు మాత్రమే మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. చంద్రబాబు నిరాశపడలేదు. దాన్నో అద్భుతమైన అవకాశంగా మార్చుకుని ఏపీ మీద తనకున్న ప్రేమను, అభివృద్ధి చేయాలనే ఆకాంక్షను, ప్రణాళికలను బిల్‌గేట్స్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌తో బిల్‌గేట్స్ ముగ్ధుడయ్యాడు. 10 నిమిషాల సమావేశం 45 నిమిషాల వరకు సాగింది.

# సునీత విలియమ్స్ బృందం అంతరిక్ష యాత్ర విజయవంతం.. అభినందనలు తెలిపిన ఏపీ శాసనసభ

అమరావతి: భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ బృందం సురక్షితంగా భూమ్మీదకు చేరుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా సంతోషం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ కూడా సునీత విలియమ్స్ బృందానికి అభినందనలు తెలిపింది. సునీత విలియమ్స్ ఈరోజు భూమి పైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్ర. వివిధ కారణాల రీత్య ఈసారి ఆమె ఏకంగా 286 రోజులు అంతరిక్షంలో ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో, ఆమె మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారు. ఇది యావత్




మానవాళికి స్ఫూర్తిదాయకమని ఏపీ శాసన సభ స్పీకర్ వ్యాఖ్యానించారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల, క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు వెనకాడని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. మానవాళి నిరంతర ప్రగతికి ఇలాంటి ప్రయాణాలు కీలకమని అన్నారు.

# మమ్మల్ని అవమానిస్తున్నారన్న బొత్స.. మంత్రుల సమాధానం ఇదీ

అమరావతి, మార్చి 19: శాసనమండలిని, మండలి సభ్యులను చిన్నచూపు చూస్తున్నారంటూ మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న (మంగళవారం) స్పోర్ట్స్ మీట్, ఫొటోసెషన్ సందర్భంగా చైర్మన్ సహా సభ్యులను అవమానించారన్నారు. స్పోర్ట్స్ మీట్ వేదిక, ద్వారాల వద్ద మండలి ఛైర్మన్ ఫొటోలు లేవని.. మండలి ఛైర్మన్‌ను వ్యక్తిగతంగా కించపరుస్తూ, అవమానిస్తున్నారని బొత్స అన్నారు. ఈ వ్యవహారంపై ఎంక్వైరీ చేసి బాధ్యులైన అధికారులపై తగిన




చర్యలు తీసుకోవాలని కోరారు. ఫొటో సెషన్‌కు వెళ్తే తనకు కుర్చీ కేటాయించలేదన్నారు విపక్ష నేత. తనతో పాటు మండలి ఛైర్మన్‌ను కూడా చిన్నచూపు చూశారన్నారు. ఫోటో సెషన్ వద్ద ప్రొటోకాల్ చూస్తోన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం వల్ల శాసనమండలికి, సభ్యులకు అగౌరవం వచ్చేలా ఉందన్నారు.మండలిని, ఛైర్మన్‌ను అవమానిస్తున్నారన్న బొత్స వ్యాఖ్యలపై సభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ సమాధానం ఇచ్చారు. భారత రాజ్యాంగం ప్రకారం అత్యున్నతస్థానంలో ఉన్న ఛైర్మన్ పట్ల ప్రభుత్వానికి చిన్నచూపు లేదని స్పష్టం చేశారు. మండలి ఛైర్మన్‌పై సీఎం చంద్రబాబుకు మంత్రులు, సభ్యులకు తేలిక భావన ఎప్పుడూ లేదన్నారు. మండలి ఛైర్మన్ రాకపోతే సీఎం, ఉప ముఖ్యమంత్రి మండుటెండలో 10 నిముషాల సేపు నిలబడ్డారని చెప్పుకొచ్చారు.సీఎం వేచి చూసి మండలి ఛైర్మన్ వచ్చాకే ఫొటో సెషన్‌ను ప్రారంభించారని తెలిపారు. సభ పట్ల, సభాపతి పట్ల సీఎం ఇచ్చే గౌరవానికి నిన్నటి ఘటన నిదర్శనమన్నారు.

# తానా మహాసభలు.. సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



ఎన్నారై డెస్క్: ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ప్రతి రెండేళ్ళకోమారు నిర్వహించే మహాసభలు ఈసారి జూలై 3 నుంచి 5వ తేదీ వరకు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్‌లో జరగనున్నాయి. తానా 24వ ద్వైవార్షిక మహాసభలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తానా కాన్ఫరెన్స్ నాయకులు కలిసి మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తానా కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ళ గంగాధర్, మాజీ అధ్యక్షులు, ఎన్నారై టీడీపీ నాయకులు జయరామ్ కోమటి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్రు, చందు గొర్రెపాటి, శ్రీనివాస్ నాదెళ్ళ, గిరి వల్లభనేని, ఎన్నారై గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ళతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

# మోదీని మళ్లీ ప్రశంసించిన కాంగ్రెస్ సీనియర్ నేత

న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని ప్రశంసించారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరిని మొదట్లో తాను విమర్శించానని, అయితే మూడేళ్ల తర్వాత భారత్ వైఖరి చెల్లుబాటు అయిందని అన్నారు. భారత వైఖరిని విమర్శించి తాను ఒక మూర్ఖుడిలా మిగిలానని అన్నారు. ప్రపంచానికి శాంతి అనేది చాలా కీలకమని, యుద్ధరంగంలో శాంతి సాధ్యం కాదని నరేంద్ర మోదీ అనేవారని, చాలా తక్కువ దేశాలకు సాధ్యమయ్యే శాశ్వత శాంతిని తీసుకువచ్చే స్థితిలో ప్రస్తుతం మన దేశం ఉందని అన్నారు."రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ప్రపంచానికి చాలా కీలకం. కదనరంగంలో శాంతి దొరకదని మన ప్రధాని చెప్పారు. శాంతి కోసం సంప్రందింపులు జరగాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రక్రియ ఇప్పటికే మొదలైంది" అని శశిథరూర్ అన్నారు. కాల్పుల విరమణ గురించి మాత్రవే వాళ్ల మాట్లాడతారా, శాంతి ఒప్పందం కుదుర్చుకునే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయా అనేది తెలియదని, ఏమి జరుగుతుందో వేచిచూడాలని అన్నారు. ముందస్తు ఊహాగానాలు సరికాదనా ్నరు.రైసీనా డైలాగ్‌లో ప్యానల్ డిస్కషన్‌పై థరూర్ మాట్లాడుతూ, 2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించినప్పుడు భారత్ దానిని ఖండించాలని తాను చెప్పానని అన్నారు. అప్పటి తన వాదనకు యూఎస్ చార్టర్‌లోని ఆదర్శాలే కారణమని అన్నారు. అంత ర్జాతీయ వివిదాల పరిష్కరాన్ని బలాన్ని ప్రయోగించడాన్ని వ్యతిరేకించిన చరిత్ర భారత్‌కు ఉందని గుర్తుచేశారు. అంతర్జాతీయ సరిహద్దులు, సార్వభౌమాధికాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే భారత్ ఖండిచాల్సిందేనని, అయితే ఆరోజు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభించినప్పుడు భారత్ ఒక స్టండ్ తీసుకోలేదని తాను విమర్శించానని, అయితే మూడేళ్ల తర్వాత తాను మూర్ఖుడిలా మిగిలానని చెప్పారు. భారత్ వైఖరి చెల్లుబాటు అయిందని, రెండు వారాల వ్యవధిలోనే ఉక్రెయిన్, రష్యా అధ్యక్షులను మోదీ ఆలింగనం చేసుకోవడం, రెండుచోట్లా ఆమోదం పొందడం మనం చూశామని అన్నారు. చాలా తక్కువ దేశాలకు మాత్రమే సాధ్యమయ్యే శాశ్వత శాంతి తీసుకొచ్చే స్థితిలో ప్రస్తుతం మన దేశం ఉందని చెప్పారు.




# పోసాని బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి

గుంటూరు జిల్లా, మార్చి 19: వైసీపీ నేత, సినీనటుడు పోసాని కృష్ణ మురళి బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టులో బుధవారం వాదనలు పూర్తి అయ్యాయి. తీర్పును న్యాయస్థానం ఈనెల 21కి వాయిదా వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (అఓ , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో గుంటూరు జిల్లా జైల్లో పోసాని రిమాండ్‌లో ఉన్నారు. ఆయనపై ఏపీలోని పలు చోట్ల కూడా కేసులు నమోదు అయ్యాయి.గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసానికి బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు గుంటూరు సీఐడీ న్యాయస్థానంలో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. రెండు రోజుల క్రితం కూడా దీనిపై



విచారణ జరుగగా.. న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది. ఈరోజు పోసాని బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. వాదనలు పూర్తి అయిన తర్వాత తీర్పును న్యాయస్థానం ఈనెల 21కి వాయిదా వేసింది. అయితే ఈనెల 23 వరకు ఆయనకు సీఐడీ కోర్టు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 21కి బెయిల్ వస్తుందా లేదా అనే ఆసక్తి నెలకొంది.

# హంద్రీనీవాపై వైసీపీ రచ్చ.. మంత్రి ధీటైన సమాధానం



అమరావతి, మార్చి 19: హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు, ప్రవాహం పెంచడంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేయడాన్ని ఆపాలని వైసీపీ సభ్యుడు శివరామిరెడ్డి కోరారు. లైనింగ్ చేస్తే భూగర్భజలాలు పెరగవని, ప్రవాహం పెంచే అవకాశం ఉందన్న సభ్యుడు తెలిపారు. హంద్రీనీవా ప్రవాహాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని శివరామిరెడ్డి కోరారు. అయితే హంద్రీనీవాపై వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్పి సభను తప్పుదో పట్టిస్తున్నారన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఫైర్ అయ్యారు. హంద్రీనీవా ఎన్టీఆర్ కృషి ఫలితమని, ఒక రోజైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు.ఇక... వైసీపీ సభ్యుల ఆరోపణలకు జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు ధీటుగా సమాధానం చెప్పారు. హంద్రీనీవా ద్వారా 2025 జూన్ కల్లా రెట్టింపు జలాలు ప్రవహించేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. హంద్రీనీవా ప్రవాహాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. ఏ ప్రాజెక్టుకూ కేటాయించని రీతిలో బడ్జెట్‌లో రూ.3240 కోట్లు హంద్రీనీవాకు కూటమి ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. ప్రవాహం పెంచి కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని పలు ప్రాంతాలకు నీటిని అదనంగా తరలిస్తామన్నారు. హంద్రీనీవా కాలువ 216 నుంచి 400 కిలోమీటర్ల వరకు 195 చెరువులు అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.బనకచర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి ప్రవాహాన్ని తెచ్చిన తర్వాత రాయలసీమకు మరిన్ని నీళ్లు అందిస్తామన్నారు. భవిష్యత్తులో హంద్రీనీవా ద్వారా నీటి ప్రవాహాన్నిదశలవారీగా గణనీయంగా పెంచాలని సీఎం నిర్ణయించారని చెప్పారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ వద్దని చెబుతోన్న వైసీపీ సభ్యులు... గతంలో జగన్ ఆదేశాలిచ్చినపుడు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో ఒక్క క్యూసెక్కు ప్రవాహాన్నీ ఎందుకు పెంచలేదని మంత్రి నిలదీశారు.

# సంపాదకీయం

గురువారం 20-03-2025

## అస్ట్రోనట్స్ సేఫ్ ల్యాండ్

**పూర్తిగా కోలుకోవడానికి 6 నెలల టైమ్**

వ్యోమనౌక మొరాయించడంతో తొమ్మిది నెలలుగా అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భువిపై సురక్షితంగా అడుగుపెట్టారు.. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి మంగళవారం తిరుగుప్రయాణం అయిన సునీతా విలియమ్స్, విల్మోర్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27కి ఫ్లోరిడా తీరంలో సేఫ్‌గా ల్యాండ్ అయ్యారు.. డ్రాగన్ వ్యోమనౌక సముద్ర తీరంలో ల్యాండ్ అవ్వగానే.. సహాయ బృందాలు రంగంలోకి దిగి.. క్రూ డ్రాగన్‌ను వెలికితీస్తాయి. ఆ తర్వాత ఆస్ట్రోనాట్‌లను స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్' క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు.. ఊహించని సవాళ్లు, చారిత్రాత్మక క్షణాలతో నిండిన ఈ మిషన్ సేఫ్ గా ముగియడంతో ఆనందం వెల్లివిరిసింది. 286 రోజుల తర్వాత సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లు సురక్షితంగా పుడమిని చేరినట్లు నాసా ప్రకటించింది..ఫ్లోరిడా తీరంలో స్పేస్‌ఎక్స్ క్రూ-9 మిషన్ భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించిన క్షణాలను నాసా టీ, యూట్యూబ్, ఔయాం+లో లైవ్ ప్రసారం చేసింది.. దివి నుంచి భువికి చేరిన వారిలో సునీతా విలియమ్స్, విల్మోర్‌తో పాటు స్పేస్‌ఎక్స్ క్రూ-9 వ్యోమగామి నిక్ హేగ్, రష్యన్ వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ ఉన్నారు.వ్యోమగాముల జీవితం ఓ సాహసం. అంతరిక్షంలోకి వెళ్లడమే ఓ సాహసం అయితే అక్కడ వాతావరణాన్ని తట్టుకుని నిలబడటం, తిరిగి భూమిపైకి వచ్చిన తర్వాత ఈ వాతావరణంలోకి మారే సమయంలో వారి జీవన గమనం అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటుంది.అలాంటిది పలుమార్లు అంతరిక్షయానం చేసిన సునీతా విలియమ్స్ గతంలో చాలా సార్లు ఇలాంటి అనుభవాలను ఎదుర్కొన్నారు. అయితే ఈసారి ఆమెకి మరో పెద్ద సవాల్ ఎదురైంది. దాదాపు 9 నెలలపాటు అంతరిక్షంలో అక్కడి వాతావరణానికి అలవాటు పడిన ఆమె రేపటి నుంచి భూమి వాతావరణానికి అడ్జస్ట్ కావాల్సి ఉంటుంది.వ్యోమగాములు శారీరకంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటారు, మానసికంగా కూడా మరిన్ని సవాళ్లను వారు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ. స్పేస్ లో వారు ఉన్న ఆ కాస్త ప్లేస్ లోనే ఒంటరిగా జీవితం గడపాల్సి ఉంటుంది. అంతరిక్ష కేంద్రంలో మరో వ్యక్తి తోడు ఉన్నా కూడా ఇరుగు పొరుగుతో మాట్లాడినట్టు అక్కడ కబుర్లు, కాలక్షేపానికి చోటు ఉండదు. అందుకే నిరంతరం తమ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ తిరిగి భూమిపైకి వెళ్లే సమయం వరకు ఆరోగ్యంగా ఉంటూ సమయం కోసం వేచి చూస్తుంటారు వ్యోమగాములు. అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ కాబట్టి.. దానికి తగ్గట్టే వారి జీవన విధానం మారిపోతుంది. ముఖ్యంగా గురుత్వాకర్షణ శక్తి లేకపోవడం వల్ల మానవ శరీరంలో కండరాలు ఇబ్బంది పడతాయి. వాస్తవంగా గురుత్వాకర్షణ శక్తి ఉంటే కండరాలకు పని ఉంటుంది. అది లేకపోవడం వల్ల కండరాలు ఎక్కువ కష్టపడాల్సిన అవసరం లేదు. ఒకరకంగా ఈ స్థితి కండరాల క్షీణతకు దారి తీస్తుంది.అంతరిక్షంలో మానవ శరీరంలోని ఎముకలు తమ ద్రవ్యరాశిని 1 నుంచి 2 శాతం కోల్పోతాయి. ఆస్టియో పోరోసిస్ లాగా ఎముకలకు నష్టం జరుగుతుంది. ఎముకల సాంద్రత తగ్గుతుంది, వాటిల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత ఆ నష్టం నుంచి కోలుకోడానికి వారికి సరైన వ్యాయామం అవసరం. పూర్తిగా కోలుకోడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని అంచనా.అంతరిక్షం నుంచి భూమిపైకి వచ్చిన తర్వాత హృదయ స్పందనలు, రక్త సరఫరా వంటి వాటిల్లో కూడా సమతుల్యత లోపించే ప్రమాదం ఉంది. భూమిపైకి వచ్చిన తర్వాత వ్యోమగాములకు తరతిరగడం వంటివి సహజం. దీన్ని నివారించేందుకు వారికి రోజుల తరబడి బెడ్ రెస్ట్ అవసరమని చెబుతుంటారు వైద్యులు. తిరిగి వారు సాధారణంగా నడవడం, ఇతర పనులు చేసుకోడానికి తగిన సమయం ఇస్తారు.అంతరిక్ష కేంద్రంలో రక్తంతోపాటు శరీరంలోని ఇతర ద్రవాల ప్రవాహం ఎక్కువగా తలవైపునకు ఉంటుంది. అందుకే వ్యోమగాములకు ముఖాల వాపు సహజ లక్షణం. వారు భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత రక్తపోటులో అసహజ మార్పులు కనిపించవచ్చు. వారు పడుకొని ఉంటే రక్తపోటు సాధారణ స్థాయిలో ఉంటుంది. నిలబడితే మాత్రం రక్తపోటు తక్కువగా ఉండే ప్రమాదం ఉంది.అంతరిక్ష కేంద్రంలో బ్యాక్టీరియా, వైరస్‌లకు చోటు ఉండదు కాబట్టి శరీరంలో ఉండే రోగ నిరోధక వ్యవస్థ కూడా పూర్తిగా చప్పబడి ఉంటుంది. భూమిపైకి తిరిగి వచ్చిన తర్వాత దాని అవసరం ఎక్కువగా ఉంటుంది. అయితే అప్పటికే బలహీన పడిన రోగనిరోధక వ్యవస్థ తిరిగి పూర్తిస్థాయిలో పనిచేయడానికి, శరీరానికి రక్షణ కవచంలా ఉండటానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. అంతరిక్షంలో రేడియేషన్ ప్రభావానికి ఎక్కువగా శరీరం గురవుతుంది. భూమిపైకి తిరిగొచ్చిన తర్వాత ఆ ప్రభావం పూర్తిగా ఉండదు కాబట్టి దానికి తగినట్టు శరీరం సర్దుబాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.వ్యోమగాములకు దృష్టి సమస్యలు కూడా సహజం. అంతరిక్షంలో ఎక్కువరోజులు గడిపి భూమిపైకి వచ్చిన తర్వాత కంటి సమస్యలు ఎదురవుతాయి. ఇవి దీర్ఘకాలికంగా వారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. స్పేస్ ఫ్లైట్ అసోసియేటెడ్ న్యూరో ఓక్యులర్ సిండ్రోమ్ వ్యోమగాముల్ని ఇబ్బంది పెడుతుంది.శారీరక సమస్యలు ఒక ఎత్తు అయితే, మానసిక సమస్యలు మరో ఎత్తు. అంతరిక్షంలో నెలల తరబడి ఒంటరిగా జీవనం సాగించిన వ్యోమగాములు, భూమిపైకి చేరుకోగానే రోజువారీ జీవితాన్ని గడిపేందుకు ఇబ్బంది పడతారు. ఈ సమయంలో వారికి మానసిక వైద్య నిపుణుల మద్దతు, కౌన్సెలింగ్ అవసరం.

# భారీగా విస్తరిస్తున్న మహానగరం

హైదరాబాద్, మార్చి 19, హైదరాబాద్ మహానగర విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ)ని నిర్మిస్తున్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. ఇందులో భాగంగా.. హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య మె?త్తం 56 గ్రామాలతో ఈ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నారు.అయితే ఈ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను పక్కా మాస్టర్ ప్లాన్ ప్రకారం అద్భుతంగా డెవలప్ చేయనున్నారు. ప్రస్తుతం ఈఅఆం పరిధిలోకి 56 గ్రామాలను తీసుకున్నారు. గతంలో ఇందులోని కొన్ని గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా.. తాజాగా ఎఫ్‌సీడీఏ పరిధిలో కలిపారు. ఔటర్ రింగ్రోడ్ అవతల, శ్రీశైలం నేషనల్ హైవే, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు గ్రామాలను సైతం దీని పరిధిలోకి తీసుకొచ్చారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు సైతం ఎఫ్‌సీడీఏ పరిధిలో చేర్చారు.ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా.. మీర్‌ఖాన్ పేట గ్రామంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నారు. దీంతో పాటుగా.. అథారిటీ పరిధిలోని పలు హబ్లను కలిపి 12 జోన్లుగా విస్తరించే ఛాన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు, ఎకనామిక్ జోన్లు అభివృద్ధి చేయనున్నారు. అథారిటీ పరిధిలోనే కాంప్రహెన్సివల్ మాస్టర్ప్లాన్తో పాటు అన్ని ప్రాంతాలకు మల్టీ మోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ సైతం కల్పించనున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో కొత్తగా రేడియల్ రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా అవకాశం కల్పించనున్నారు. ఫ్యూచర్ సిటీ మెట్రోపై ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

1.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను ప్లాన్ ప్రకారం డెవలప్చేయనున్నారు. దీంతో ఏయే ప్రాంతాలు ఇందులో కలుస్తాయన్న అంశంపై అంతా ఆసక్తి నెలకొన్నది.

2.ఎఫ్సీడీఏ పరిధిలోకి ఇప్పటికే హెచ్ఎండీఏలోని 56 రెవెన్యూ గ్రామాలను కలపగా.. ఔటర్ రింగ్ రోడ్ అవతల, శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు ప్రాంతాలను కూడా తీసుకువచ్చారు.

3.రాజీవ్గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు కూడా ఫ్యూచర్ సిటీలో వచ్చి చేరాయి. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఎకనామిక్ జోన్, ఇండస్ట్రియల్ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు.

4.ఈ అథారిటీ పరిధిలో కాంప్రహెన్సివల్ మాస్టర్ ప్లాన్ తో పాటు.. మల్టీమోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ కల్పించనున్నారు. భవిష్యత్లో ఈ ప్రాంతంలో రేడియల్రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా కల్పించనున్నారు.

5.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్లతో కలిపి.. 12 జోన్లుగా విస్తరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

6.ఈ నగరాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిని ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని యోచిస్తోంది. హైదరాబాద్ నగరం విస్తరణ కూడా ఎక్కువగా అటువైపే ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

7.శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రోరైలు విస్తరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

8.ఈ నగరం అభివృద్ధి చెందడంతో హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నగరంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి.

# పైతాపం చూపిస్తున్న భార్య బాధితులు

కరీంనగర్, మార్చి 19, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భార్య బాధితులు రెచ్చిపోయారు. వింత ఆందోళనలకు దిగారు. పెళ్ళాం కోసం ఒకరు విద్యుత్ హైటెన్షన్ టవర్ ఎక్కితే మరొకరు పెళ్ళాన్ని కాపురానికి పంపించాలని పోలీస్ స్టేషన్ ముందు బీరు బాటిల్ తో గాయం చేసుకున్నాడు. ఇంకొకరు రోడ్డుపై ఎర్రటి ఎండలో అర్ధనగ్నంగా బైఠాయించాడు.కరీంనగర్‌లో పెళ్ళాం ఎడబాటును తట్టుకోలేక ముగ్గురు మూడు రకాల నిరసనలతో పోలీసులకు చుక్కలు చూపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భార్య భాదితుల ఆందోళనలు నవ్వుల పాలవుతున్నాయి.కరీంనగర్‌లో వారం రోజుల్లో ముగ్గురు మద్యం మత్తులో వినూత్న నిరసనలకు దిగి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ఈనెల 11న పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం ఎన్టీపీసీ లో కూలీ పని చేసే బీహార్ కు చెందిన అజయ్ హల్ చల్ చేశాడు. భార్య ప్రీతితో గొడవ పడడంతో స్థానికంగా ఉండే బంధువుల వద్దకు ఆమె వెళ్ళిపోయింది.భార్య ఎడబాటును తట్టుకోలేని అజయ్ మద్యం సేవించి మత్తులో మేడిపల్లి సెంటర్ లోని విద్యుత్ హై టెన్షన్ టవర్ ఎక్కాడు. విద్యుత్ వైర్ల వరకు వెళ్ళి భార్య కావాలని డిమాండ్ చేశాడు. ప్రమాదక పరిస్థితిలో కరెంట్ హై టెన్షన్ వైర్ల వద్దకు వెళ్ళి కాపురానికి దూరమైన భార్యను రప్పించాలని, లేకుంటే కరెంట్ వైర్లు ముట్టుకుంటానని బెదిరించాడు.హై టెన్షన్ టవర్ పై అజయ్ హల్చల్ తో పోలీసులు స్థానికులు హైరానాకు గురయ్యారు. భార్య వచ్చే వరకు దిగనని స్పష్టం చేయడంతో పోలీసులు వెంటనే కూలీలు ఉండే ప్రాంతానికి చేరుకుని భార్య ప్రీతిని పట్టుకొచ్చారు.భార్య ను చూసిన అజయ్ ముసి ముసి నవ్వులు నవ్వుతూ టవర్ పై కిందకు దిగాడు. తాగొచ్చి కొట్టడంతోనే భర్తను వదిలేసి పోయానని భార్య ప్రీతి తెలుపడంతో ఇద్దరిని పోలీసులు తమ వాహనంలో స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారు.జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద యువకుడు శివరాం హడావిడి చేశాడు. పెళ్ళాం కావాలని మద్యం మత్తులో గోల చేశాడు. బీర్ సీసాతో తలపై కొట్టుకుని గాయం చేసుకున్నాడు. రామడుగు మండలానికి చెందిన శివరాం మూడేళ్ల క్రితం జగిత్యాల పట్టణానికి చెందిన మంజుల ను వివాహం చేసుకున్నాడు.ఓ కేసులో జైలు శిక్ష అనుభవించిన శివరాంతో కాపురం చేయలేనని మంజుల పుట్టింటింటికి వెళ్ళిపోయింది. దీంతో మానసిక ఆందోళనలో ఉన్న శివరాం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదనతో బీరు బాటిల్ తో హల్ చల్ చేశాడు.భార్యను కాపురానికి పంపించాలని బీర్ బాటిల్ తో తల పై కొట్టుకుని ఆందోళనకు దిగాడు. పోలీసులు మత్తు వదిలేలా కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు.హుజురాబాద్ లో ఎండలో రోడ్డుపై అర్ధనగ్నంగా...

.గోదావరిఖని, జగిత్యాల ఘటనలు మరిచిపోకముందే హుజురాబాద్ లో మరో యువకుడు రాజు పెళ్ళాం కోసం వినూత్న ఆందోళనలకు దిగాడు. పోలీస్ స్టేషన్ ముందు ఎర్రటి ఎండలో రోడ్డుపై అర్ధనగ్నంగా బైఠాయించాడు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలానికి చెందిన రాజు భార్య తల్లిగారి ఊరు హుజురాబాద్ కాగా, అత్తమామలు కొట్టి తిట్టి భార్యను తనతో పంపకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. భార్య ను తనతో పంపాలని లేకుంటే చస్తానని సెల్ ఫోన్ తో తల కొట్టుకుంటు హెచ్చరించాడు. దీంతో స్థానికులు పోలీసులు అతన్ని సముదాయించి స్టేషన్ కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.ముగ్గురిది ఒకే డిమాండ్ పెళ్ళాం కావాలి...భార్యను కాపురానికి పంపించాలని. కానీ ముగ్గురు మద్యం మత్తులోనే అలా ప్రవర్తించారు. తాగిన మైకంలో పెళ్ళాంతో గొడవపడడంతోనే వేగలేక వాళ్ళు అవ్వగారింటికి వెళ్ళి వారి తిక్క కుదిర్చారు. మద్యం మత్తే వారిని అలా ప్రవర్తించేలా చేస్తుందని భావిస్తున్నారు. మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లడం లేదా మద్యం సేవించడం బంద్ చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# నేటి నుంచి టెన్త్ ఎగ్జామ్స్...



**ఒక నిమిషం నిబంధన సడలింపు**

హైదరాబాద్, మార్చి 19, : తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎస్ఎస్సీ-2025 వార్షిక పరీక్షలను 21.03.2025 నుంచి 04.04.2025 వరకు రాష్ట్రవ్యాప్తంగా 2650 పరీక్షా కేంద్రాలలో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్ష డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహిస్తారు.జీ. ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ కోర్సు) సమయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు.ఎ. సైన్స్ సబ్జెక్టు విషయంలో రెండు భాగాలు ఉంటాయి. అంటే పార్ట్-ఎ ఫిజికల్ సైన్స్, పార్ట్-ఎఎ బయోలాజికల్ సైన్స్. వీటిని ఉదయం 9.30 నుండి ఉదయం 11.00 వరకు రెండు వేర్వేరు రోజులలో నిర్వహిస్తారు.2650 పరీక్షా కేంద్రాలుఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 11,547 పాఠశాలల నుంచి మొత్తం 5,09,403 మంది (బాలురు: 2,58,895, బాలికలు: 2,50,508) విద్యార్థులు నమోదు చేసుకున్నారు. మొత్తం 2650 పరీక్షా కేంద్రాలకు 2650 చీఫ్ సూపరింటెండెంట్లు, 2650 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 28,100 ఇన్విజిలేటర్లను నియమించారు.రాష్ట్రంలోని సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా పాఠశాలలకు హాల్ టిక్కెట్లను ఇప్పటికే పంపారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుంచి పొందవచ్చు. లేదా హాల్ టిక్కెట్లను లిలిలి.ఎబవ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చు.హైదరాబాద్‌లోని తెలంగాణ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయంలో (ఫోన్ నంబర్: 040-23230942), అన్ని జిల్లా విద్యా కార్యాలయాలలో ఏవైనా ఫిర్యాదులు ఉంటే వెంటనే పరిష్కరించడానికి 24/7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అన్ని పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులను ఉదయం 09.35 గంటల వరకు (అంటే 5 నిమిషాల గ్రేస్ పీరియడ్) పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. వాతావరణం, ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు ఉదయం 08.30 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి ఏర్పాట్లు చేసుకోవాలి.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం ఒకటి లేదా రెండు రోజుల ముందు పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలి. తద్వారా పరీక్ష రోజున పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవచ్చు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి తెలంగాణ హైదరాబాద్‌లోని పాఠశాల విద్య డైరెక్టర్, సీనియర్ అధికారులను జిల్లా స్థాయి పరిశీలకులుగా నియమించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎగ్జామ్ జరిగే సమయంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేస్తారు. పరీక్షల పర్యవేక్షణను అరికట్టడానికి 144 ఫ్లయింగ్, స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేస్తారు. సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారులు సమస్యాత్మక కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్‌లను కూడా ఏర్పాటు చేస్తారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ప్రతి పరీక్షా కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ రూమ్ లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ నిషేధంపరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను నిషేధించారు.పరీక్షా రాసే విద్యార్థులు, సిబ్బంది పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు తీసుకెళ్లడం నిషేధంవిధుల్లో పాల్గొనే సిబ్బంది తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డులు ధరించాలి. బయటి వ్యక్తులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించడానికి అనుమతి లేదు.అభ్యర్థులు తమతో పాటు ఈ క్రింది వస్తువులను పరీక్షా హాలులోకి తీసుకెళ్లడానికి అనుమతిస్తారు.జీ. హాల్ టికెట్ ఎ. పరీక్ష ప్యాడ్ ఇ. పెన్, పెన్సిల్, స్కేల్, షార్పెనర్, ఎరేజర్, జామెట్రిక్ పరికరాలుఅభ్యర్థుల ఓఎంఆర్ వివరాలను ముందుగా ధ్రువీకరించాలి.ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే విద్యార్థులు ప్రశ్నపత్రంలోని పార్ట్-ఎలోని ప్రతి పేజీలో వారి హాల్ టికెట్ నెంబర్ రాయాలి.

## ముందుకు సాగని చనాక, సదర్మాట్ పనులు

అదిలాబాద్, మార్చి 19,ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దులో ఉన్న పెన్ గంగా నదిపై బ్యారేజీని నిర్మించాలనే ఆలోచనతో గత ప్రభుత్వ హయాంలో 2016వ సంవత్సరంలో రూ.386 కోట్ల అంచనా వ్యయంతో కొరాట- చనాక బ్యారేజి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పదేండ్లుగా పనులు నెమ్మదిగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తి అయితే అదిలాబాద్ ఇంకా బోథ్ నియోజక వర్గాల్లో సుమారు 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రైతులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ వారి ఆశలు అడిఆశలుగానే మిగిలిపోతున్నాయి. పదేండ్లు గడుస్తున్న పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అధికారులు మాత్రం బ్యారేజీకు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు కాగానే పనులను తిరిగి చేపడతాం అని స్పష్టం చేస్తున్నారు.చనాక బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ ఇంక సాగు నీటి కాలువల నిర్మాణం పనులు పెండింగ్ లోనే ఉన్నాయి. హత్తి ఘాట్ పంప్ హౌస్ పనులను పూర్తి చేసి వెట్ రన్ నిర్వహించినా కూడా ఇప్పటి దాకా ఆయకట్టుకు చుక్క నీరుపారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బ్యారేజీ నిర్మాణంపై దృష్టి పెడుతుందని భావించినప్పటికీ సంవత్సరం గడిచి పోయిందే తప్ప బ్యారేజీ కాలువల నిర్మాణపు పనులు ఎక్కడి కక్కడే నిలిచి పోతున్నాయి. ఈ పనులు పూర్తి కావాలంటే మరో రెండేండ్ల సమయం పట్టే విధంగా కనిపిస్తుంది. అది కూడా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు అయితేనే. నిధులు లేవన్న కారణంతోనే పనులను చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదనే మాట వినిపిస్తోంది.గడిచిన పదేండ్ల నుంచి పనులు నత్త నడకగా నడుస్తున్నాయే తప్ప వేగంగా ముందుకు సాగడం లేదు. ఇష్టారీతిన బ్యారేజి నిర్మాణ పనుల అంచనాల వ్యయం పెంచేయడం కారణంగా నిధులు విడుదల కాక పోవడంతో పనుల్లో తీవ్ర జాప్యం ఏర్పడుతుంది.

## ఇక 15 నిమిషాలలో రిజిస్ట్రేషన్

నల్గొండ, మార్చి 19, లంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖ సేవలను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ప్రజలకు వేగవంతమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ తో పాటు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలో పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నూతన విధానాన్ని అమలు చేస్తామన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న స్థలాల్లో గజం రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు తప్పవని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. భూముల క్రమబద్ధీకరకు ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయాలని నిర్ణయించామన్నారు.ప్రస్తుతం ఒక్క డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు దాదాపుగా 45 నిమిషాల నుంచి గంట సమయం పడుతోంది. ఆ సమయాన్ని తగ్గించేందుకు రిజిస్ట్రేషన్ శాఖ స్లాట్ విధానం అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం అమలుల్లోకి వస్తే 15 నిముషాల్లోనే ఒక్కో రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా కొన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఈ విధానంతో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు గంటల తరబడి నిరీక్షించే అవకాశం ఉండదన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, చాట్‌బాట్ సేవల? వినియోగించుకుని రిజిస్ట్రేషన్ శాఖను సాంకేతికంగా మార్చాలని మంత్రి పొంగులేటి సూచించారు .నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా సబ్ రిజిస్ట్రార్‌లు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. భూభారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేసి నిషేధిత ఆస్తుల వివరాలను పొందుపరచి, రెవెన్యూశాఖకు అనుసంధానం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని నిషేధిత జాబితాలోని గజం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నిషేధిత జాబితా ఆస్తులలో గజం స్థలం రిజిస్ట్రేషన్ చేసినా క్షణాల్లోనే తన ఆఫీసుతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సమాచారం కనిపించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

# మలుపులు తిరుగుతున్న రన్యా రావు కేసు

బెంగళూరు, మార్చి 19, బెంగళూరు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నటి రన్యా రావుకు కష్టాలు రెట్టింపయ్యాయి. రన్యారావు.. అమ్మాయి బాగుందని..ముచ్చటపడేరు. ఖతర్నాక్ లేడీ. అమ్మాయి హీరోయిన్ కదాఅని జాలిపడేరు.. .పక్కా ఫోర్ట్వంటీ. ఇప్పుడీ బంగారు తల్లి పేరు దేశం మొత్తం మార్మోగుతోంది. గోల్డ్ స్మగ్లింగ్ స్కూల్‌లో కొత్త పాఠాలు నేర్చుకుని.. కిలోల లెక్కన బంగారాన్ని చాలా పకడ్బందీగా.. పద్దతిగా తరలిస్తూ కోట్లు వెనకేసుకుని కూర్చుంది. దొంగ బంగారాన్ని దొర వేషంలో దొంగచాటుగా చేరవేయడంలో ఎన్ని డిగ్రీ పట్టాలు తీసుకుందో కానీ.. కాళ్ల పట్టీల దగ్గర నుంచి నుదుటి పాపటి దాకా పసిడిని ఒడిసి పట్టిదంంటే తస్సాదియ్యా మానవుడి కంటికి కనిపించదు. ంఎ టెక్నాలజీ కెమెరాకు చిక్కదు. రన్యా రావు బెయిల్ పిటిషన్‌పై విచారణను బెంగళూరు కోర్టు వాయిదా వేసింది. రన్యా రావుతో పెళ్లి విషయంపై ఆమె భర్త జతిన్ హుక్కేరి కోర్టుకు సంచలన విషయాలు వెల్లడించారు. రన్యతో తనకు గత నవంబరులో పెళ్లి జరిగిందని , కాని డిసెంబర్ నుంచే తాము విడిగా ఉంటున్నామని కోర్టుకు తెలిపారు. కాకపోతే తాము అధికారికంగా విడిపోలేదని, కొన్ని కారణాల వల్ల వేరుగా ఉంటున్నామని చెప్పారు.బంగారం స్మగ్లింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగు లోకి వచ్చాయి. బెంగళూరు మాత్రమే కాకుండా గోవా , ముంబై నుంచి కూడా రన్యా రావు దుబాయ్‌కు వెళ్లినట్టు ఆఖీఎ అధికారులు వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులతో బంగారం స్మగ్లింగ్ జరుగుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. 45 సార్లు దుబాయ్‌కు ఉదయం వెళ్లిన రన్యా సాయంత్రానికి తిరిగి వచ్చినట్టు తెలిపారు.గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రన్యా రావు భర్త జతిన్‌పై ఈనెల 24వ తేదీ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కర్నాటక హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే జతిన్‌కు వ్యతిరేంగా పిటిషన్ వేస్తామని ఆఖీఎ అధికారులు వెల్లడించారు. గత నవంబర్‌లో బెంగళూరులోని హోటల్ తాజ్ వెస్ట్ ఎండ్‌లో రన్య– జతిన్ వివాహం జరిగింది. . ఈ సింగారమ్మ గోల్డ్ దెబ్బకు ఇప్పుడు కర్నాటక రాజకీయ కూసాలు కదిలిపోతున్నాయి. అసలే కన్నడ పాలిటిక్స్ ఎంత ఇంపుగా ఉంటాయో అందరికి తెలుసు. ఎక్కడ ఏ దగుల్బాజీ దందా జరిగినా.. దానికి అక్కడి పాలిటిక్స్‌కు లింకయి సింకై.. రచ్చ రచ్చ చేస్తుంటాయి. ఇప్పుడదే జరుగుతోందక్కడ. పోనీ అక్కడ దాకా ఆగిందా అంటే.. ఐపీఎస్ ఆఫీసర్ల దాకా పాకింది. ప్రొటోకాల్ రగడ అంటుకుంది. పోనీ అంతటితో ఆగిందా అనుకుంటే..చివరకు మన టాలీవుడ్ కొంపకూ నిప్పు అంటుకుంది. తరుణ్ రాజ్ కొండూరు అట. పాపం ఈ పిలకాయ పరిచయం అనే సినిమాతో టాలీవుడ్ జనాలకు పరిచయం అయ్యాడు. తర్వాత పత్తాలేకుండా పోయాడు. చివరికి రన్యారావు పణ్యమా అని ఈ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో తేలాడు.పసిడి దందాలో ఈ పిలకాయకీ ఘనమైన వాటానే ఇచ్చింది రన్యా మేడమ్. తురుణ్‌కు విరాట్ అని ఇంకో పేరు కూడా ఉంది. రన్యారావుతో 2019నుంచి తరుణ్‌రాజ్‌కు పరిచయం ఉన్నట్లు డీఆర్ఐ విచారణలో తేలింది. అప్పట్నుంచి క్రమ క్రమంగా రన్యారావుతో క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగిస్తూ, అవి కాస్తా అక్రమాలకు దారి తీసేంతగా వారి మధ్య బంధం బలపడిందట. అదెలాగో చెప్పే ముందు మనం రన్యారావు తన స్టేట్‌మెంట్‌లో ఎన్ని సుద్ధపూస కబుర్లు చెప్పిందో ఇక్కడ నోట్ చేయాల్సిన అవసరం ఉంది. నేను చాలా అమాయకురాలిని. ఫస్ట్ టైమ్ గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్నాను. గతంలో ఎన్నడూ ఇలాంటి దొంగపని చేయలేదు. యూట్యూబ్‌లో గోల్డ్ స్మగ్లింగ్ ఎలా చేయాలో నేర్చుకున్నాను. దాని ప్రకారమే బంగారం తరలించే పనికి ఒప్పుకున్నాను. అంతే తప్ప నాకెలాంటి పాపం తెలియదు. నేను చాలా మంచిదాన్ని అంటూ ఓ స్టేట్‌మెంట్ పోలీసులకు ఇచ్చింది. ఇంకో స్టేట్‌మెంట్‌లో ఎవడో తనను బ్లాక్‌మెయిల్ చేశాడని, బంగారం తరలిచ్చేలా తనపై ఒత్తిడి చేశాడని, అందుకే తానిలా చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది.రావుపై బీజేపీ ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె తన శరీరంలోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచి స్మగ్లింగ్ చేసిందన్నారు. “మంత్రులకు ఈ కేసుతో సంబంధం ఉంది. సెక్యూరిటీని దుర్వినియోగం చేశారు. శరీరం లోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచారు. కేంద్రం ఎవరిని కాపాడే ప్రయత్నం చేయలేదు. కస్టమ్స్ అధికారుల ప్రమేయం ఉంటే కచ్చితంగా వాళ్లపై కూడా చర్యలు ఉంటాయి'' బసన్నగౌడ పాటిల్ వ్యాఖ్యానించారు.

# నాగ్ పూర్ హింస వెనుక కుట్ర

ముంబై, మార్చి 19, ) మహారాష్ట్రలో ఔరంగాజేబు సమాధి వివాదం చినికి చినికి గాలివానగా మారింది. నాగ్‌పూర్‌లో ఇది అల్లర్లకు దారితీసింది. సోమవారం రాత్రి చెలరేగిన అల్లర్లలో 33 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిలో ముగ్గరి పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కీలక ప్రకటన చేశారు. అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్నారు. అల్లర్లలో ప్రమేయమున్న 50 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అత్యంత ప్రశాంతమైన నగరంగా పేరుంది. 1993 నుండి ఇక్కడ మతపరమైన అల్లర్లు జరగలేదు. నేడు అది హింసాకాండలో మండుతోంది. నాగ్‌పూర్ పోలీసులు ఈ సంఘటనను బాగా ప్లాన్ చేసిన కుట్రగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నప్పటికీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ఈ వాస్తవాన్ని అంగీకరించి, దానికి సంబంధించిన ఆధారాలను కూడా అందించారు. ఈ సంఘటనకు అల్లర్లు ఇప్పటికే సన్నాహాలు చేశాయని ఆయన అన్నారు.ఛావా సినిమా తరువాత ఔరంగాజేబు అకృత్యాలు ప్రజలకు తెలిశాయని, శంభాజీ వీరత్వంపై జనం ప్రశంసలు కురిపిస్తున్నారని ఫడ్నవీస్ అన్నారు. ఇది తట్టుకోలేక కొన్ని అరాచక శక్తులు హింసను రెచ్చగొట్టాయన్నారు. 11 పోలీసు స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ కొనసాగుతున్నట్టు వెల్లడించారు. అల్లర్లలో ముగ్గురు డీసీపీలకు కూడా గాయాలైనట్టు తెలిపారు. అల్లర్లలో గాయపడ్డ డీసీసీతో ఫోన్లో వీడియోకాల్ మాట్లాడారు ఫడ్నవీస్. కాగా, ప్రజలు సంయమనం పాటించాలని సీఎం ఫడ్నవీస్ పిలుపునిచ్చారు. శాంతిని నెలకొల్పాలన్న ఆయన, మహారాష్ట్ర అభివృద్ధికి మారుపేరు అని, ఎన్నో పెట్టుబడులు ఇక్కడికి వస్తున్నాయి. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సీఎం అన్నారు.అయితే నాగ్‌పూర్ హింసపై విపక్షాలు మహాయుతి సర్కార్‌ను నిలదీశాయి. సీఎం ఫడ్నవీస్ మహారాష్ట్రను మణిపూర్‌లా మార్చేశారని శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఆదిత్యా ఠాక్రే ఆరోపించారు. హోంశాఖ కూడా ఫడ్నవీస్ దగ్గరే ఉందని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఫడ్నవీస్ రాజీనామా చేయాలని ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. సీఎం సొంత నియోజకవర్గంలో హింస రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు సంజయ్ రౌత్. ఔరంగజేబు సమాధి చుట్టూ మహారాష్ట్రలో రాజకీయ, మతపరమైన వివాదాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. నాగ్‌పూర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా హైటెన్షన్ వాతావరణం ఉంది.ఇదిలావుంటే, నాగ్‌పూర్ హింసను ప్రత్యక్షంగా చూసిన వారు మాట్లాడుతూ, అల్లర్లు పూర్తిగా సిద్ధమై వీధుల్లోకి ప్రవేశించి ఇళ్ళు, భవనాలు, దుకాణాలు, వాహనాలను రాళ్లతో రువ్వడం ద్వారా ధ్వంసం చేశాయని చెప్పారు. అది చాలా భయంకరమైన దృశ్యమని, ప్రజలు ఇప్పటికీ భయం నీడలోనే జీవిస్తున్నారని చెప్పారు. ఈ సంఘటన గురించి పెద్ద ప్రశ్న ఏమిటంటే 1993 తర్వాత ఇక్కడ అల్లర్లు జరగలేదు, మరి ఇంత పెద్ద గొడవ అకస్మాత్తుగా ఎలా జరిగింది? పరిస్థితి ఎలాతయారైందంటే, ఇప్పటికీ 11 చోట్ల కర్ఫ్యూ ఉంది. మహల్, హంసపురి ప్రాంతాలు ఉద్రిక్తంగా మారిపోయాయి.పోలీసుల సమాచారం ప్రకారం సోషల్ మీడియాలో ఒక పుకారు వ్యాపించింది. దీని తరువాత, వందలాది మంది అల్లరిమూకలు కొద్దిసేపటిలోనే అక్కడికి చేరుకున్నారు. ఈ అల్లరిమూకలు రాళ్ళు, కర్రలు, రాడ్లు, కత్తులు, ఈటెలు, హాకీ కర్రలతో వచ్చారు. ఈ అల్లర్లలో కొందరు కాలినడకన వచ్చారు. మరికొందరు నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు, స్కూటర్లపై వచ్చారు. పరిస్థితిని చూస్తుంటే ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు కర్ఫ్యూ విధించారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా దానిని సడలించలేకపోయారు. పుకార్లు వ్యాప్తి చేసేవారిని, అల్లర్లమూకలను గుర్తించడానికి పోలీసులు ఎలక్ట్రానిక్ నిఘాను ఉపయోగిస్తున్నారు.

## కెనడా సర్కార్ లో ఇద్దరు ఇండియన్స్

న్యూఢిల్లీ. మార్చి 19, అందమైన, ధనిక దేశం కెనడా. ఈ దేశానికి భారతీయులు విద్య, ఉద్యోగాల కోసం వెళ్తున్నారు. ఇక కెనడా జనాభాలో 6 శాతం సిక్కులు ఉన్నారు. ఆ దేశ ఎన్నికల్లో వీరి పాత్ర చాలా కీలకం. అయితే రెండేళ్ల క్రితం వరకు భారత్?కెనడా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పెట్టుబడులు, దౌత్యపరమైన సంబంధాలు బలంగా ఉండేవి. అయితే ఆ దేవంలో నిజ్జర్ అనే వేర్పాటువాది హత్యకు గురయ్యాడు. దీనికి భారతీ దౌత్య వేత్తలే కారణమని అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. విచారణ జరిపేందుకు సిద్ధమయ్యారు. దీంతో అప్రమత్తమైన భారత్.. దౌత్యాధికారులను వెనక్కి రప్పించింది. ఆ తర్వాత ట్రూడో కూడా విశ్వాసం కోల్పోయారు. దీంతో నూతన ప్రధానిని ఎన్నుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మార్క్ కార్నీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కార్నీ కేబినెట్‌లో ఇద్దరు భారత సంతతి మహిళలు, అనితా ఆనంద్ మరియు కమల్ ఖేరా, మంత్రులుగా చోటు దక్కించుకున్నారు. ఈ క్యాబినెట్ మార్చి 14న ఒట్టావాలోని రిడో హాల్‌లో గవర్నర్ జనరల్ మేరీ సైమన్ అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అధికారికంగా ప్రారంభమైందిఅనితా ఆనంద్ (58): ఆమె నావీన్యత, విజ్ఞానం మరియు పరిశ్రమల మంత్రిగా నియమితులయ్యారు. ఆమె 2019లో ఓక్‌విల్లె నుండి మొదటిసారి ఎంపీగా ఎన్నికై, గతంలో ట్రెజరీ బోర్డు అధ్యక్షురాలు, జాతీయ రక్షణ మంత్రి, మరియు పబ్లిక్ సర్వీసెస్ అండ్ ప్రొక్యూర్‌మెంట్ మంత్రిగా పనిచేశారు. నోవా స్కోటియాలో జన్మించిన ఆమె, టొరంటో విశ్వవిద్యాలయంలో చట్ట ఆచార్యురాలిగా పనిచేసిన న్యాయవాది మరియు పరిశోధకురాలు.కమల్ ఖేరా(36): ఆమె ఆరోగ్య మంత్రిగా నియమితులయ్యారు. ఢిల్లీలో జన్మించిన కమల్, చిన్నతనంలో కెనడాకు వలస వచ్చి, 2015లో బ్రాంప్టన్ వెస్ట్ నుండి ఎంపీగా ఎన్నికైంది. ఆమె కెనడా పార్లమెంట్‌లో ఎన్నికైన అతి పిన్న వయస్కురాలైన మహిళల్లో ఒకరు. రిజిస్టర్డ్ నర్సుగా పనిచేసిన ఆమె, కోవిడ్?19 మొదటి వేవ్ సమయంలో బ్రాంప్టన్‌లోని ఆరోగ్య సంస్థల్లో స్వచ్ఛందంగా సేవలందించారు. గతంలో ఆమె సీనియర్స్ మంత్రిగా, అంతర్జాతీయ అభివృద్ధి, జాతీయ ఆదాయ శాఖలలో పార్లమెంటరీ సెక్రటరీగా పనిచేశారు.కార్నీ యొక్క క్యాబినెట్‌లో 13 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు, ఇది గత ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో యొక్క 37 మంది సభ్యుల బృందం కంటే చిన్నది. 'మేము ఈ క్షణానికి సరిపడే చిన్న, దృష్టి కేంద్రీకరించిన, అనుభవజ్ఞులైన బృందాన్ని రూపొందించాము' అని కార్నీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇద్దరు భారత సంతతి మంత్రులు గత ట్రూడో క్యాబినెట్ నుంచి తమ పదవులను కొనసాగిస్తున్నప్పటికీ, వేర్వేరు శాఖలకు మారారు.

## నేడు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం




ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని మార్చి 20 న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఊరపిచ్చుకలు మరి ఇతర పక్షులను సంరక్షించాలన్న లక్ష్యంతో మార్చి 20 వ తేదీని పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. మొట్టమొదటి ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని 2010లో పాటించారు. ప్రతి సంవత్సరం పిచ్చుకల దినోత్సవాన్ని మార్చి 20న జరుపుతారు. అంతర్జాతీయంగా పిచ్చుకల సంరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఫ్రాన్స్ కు చెందిన ఎకో–సిస్ యాక్షన్ ఫౌండేషన్ మరియు ఇతర జాతీయ, అంతర్జాతీయ సంస్థల తోడ్పాటుతో నిర్వహిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న సహజ జీవవైవిధ్యం మరియు జాతుల సంరక్షణ అవసరాన్ని గుర్తెరిగి, అందుకోసం క్రియాశీలకంగా పనిచేయడం కోసం ప్రజలను ఏకం చేయడం ఈ పిచ్చుకల దినోత్సవ ముఖ్యోద్దేశం.

## ఐక్యరాజ్యసమితిలో హిందీకి మరింత ప్రాధాన్యం

న్యూయార్క్:ఐక్యరాజ్యసమితిలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించే ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత భారతీయ రాయబారి కార్యాలయ ప్రధాన అధికారి పర్వతనేని హరీష్‌తో న్యూయార్క్‌లోని ఆయన కార్యాలయంలో సమావేశయ్యారు. హిందీ వినియోగానికి సంబంధించిన అనేక అంశాలను వీరిరువురు చర్చించారు. ఐక్యరాజ్యసమితి నుంచి హిందీలో వార్తలను ప్రసారం చేయడంతో పాటు హిందీ భాషను మరింత మందికి చేరువ చేసే ప్రాజెక్టును మరో 5 సంవత్సరాల పాటు పొడిగించేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమానికి భారత్ ప్రతి ఏడాది ?13 కోట్లు అందజేస్తుందని, ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా కొనసాగుతోన్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఒక ప్రత్యేక యాప్ ద్వారా మరింత బలోపేతం చేయాలని యోచన జరుగుతోందని తెలిపారు.ఆచార్య యార్లగడ్డ మాట్లాడుతూ, విదేశాంగమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన తొలి నేత అని, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు కూడా హిందీలో ప్రసంగించారని గుర్తుచేశారు. అలాగే, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సమయంలో వివిధ దేశాధినేతలతో హిందీలోనే చర్చలు జరుపుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలో అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్ భాషలు అధికార భాషలుగా ఉన్నాయని, హిందీని కూడా అధికార భాషగా గుర్తింపు పొందేలా చేయడం అటల్ బిహారీ వాజ్‌పేయి గారి కలగా ఉందని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు.

## ఒక్కొక్కరిని దాటుకుంటూ వచ్చేశారే...

### రేవంత్ స్టైలే వేరు

హైదరాబాద్, మార్చి 19, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాల్లో తనకు తిరుగు లేకుండా చేసుకుంటున్నట్లే కనిపిస్తుంది. కనుచూపు మేరలో మరో నేత ఆయనకు పోటీకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఉన్న నలుగురైదుగురు సీనియర్ నేతలు సయితం రేవంత్ రెడ్డి ధాటికి తట్టుకోలేకపోతున్నట్లే కనిపిస్తుంది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. సిద్ధరామయ్యను తప్పించి డీకేను ముఖ్యమంత్రిని చేస్తారన్న ప్రచారం అక్కడ జరుగుతుంది. కానీ తెలంగాణలో అలాంటి ప్రచారానికి కూడా తావులేకుండా గ్రౌండ్ వర్క్ ను ముందుగానే రేవంత్ చేసుకున్నట్లు కనిపిస్తుంది.రేవంత్ రెడ్డికి సరిసమానంగా పోటీ పడే నేత ఎవరూ కనిపించకుండా చేసుకున్నారు. సీనియర్ నేతలు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారు ఉన్నా వారికి అధినాయకత్వం వద్ద ముఖ్యమంత్రి పదవిని చేపట్టేంత స్థాయిలేదన్న రీతిలో ఇప్పటికే కలరింగ్ వచ్చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండుసార్లు పీసీసీ చీఫ్ గా పనిచేసినా పార్టీని అధికారంలోకి తేలేకపోయారు. అది ఆయనకు మైనస్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి అధినాయకత్వం వద్ద మంచి మార్కులున్నప్పటికీ నాయకత్వంపై అనేక అనుమానాలున్నాయి. ఆయన సమర్ధతపై సందేహాల వల్లనే ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి రేసులో లేరన్నది నిజమని చెప్పుకోవాలి.

## బీసీ ఉచ్చులో బీజేపీ ఇరుక్కుంటుందా..?

హైదరాబాద్, మార్చి 19, బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది.దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

## అలనాటి అందాల నటుడు, ఎవర్ గ్రీన్ సోగ్గాడు శోభన్ బాబు.-నేడు ఆయన వర్ధంతి

కనురెప్ప మరల్చలేని అందం శోభన్ బాబు సొంతం. ఎన్నో మరిచిపోలేని పాత్రలకు జీవం పోసి, తెలుగు వారి గుండెల్లో మహారాజుగా వెలుగొందింది ఆయన రూపం. ఇద్దరు భార్యల మధ్యలో నలిగిపోయే పాత్రలో నటించి మహిళా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన సోగ్గాడు ఆయన. ప్రేమకథలకు రొమాంటిక్ హీరోగా, మాస్, క్లాసికల్ పాత్రలకు నిర్వచనంగా నిలిచారు శోభన్ బాబు. ట్రాయాంగిల్ లవ్ స్టోరీలకు ట్రెండ్ సెట్టర్ గా నిలిచిన అరుదైన హీరో శోభన్ బాబు. నేడు ఆ అందాల సోగ్గాడి జయంతి. జనవరి14,1937లో కృష్ణా జిల్లా చిన నందిగామలో పుట్టిన శోభన్ బాబు అసలు పేరు ఉప్పు శోభనా చలపతి రావు. సామాన్య రైతుల కుటుంబంలో జన్మించిన ఈయన హైస్కూల్లో చదివిన రోజుల్లోనే నాటకాలపై ఆసక్తిని పెంచుకున్నారు. మద్రాసు లా కోర్సులో చేరినప్పటికీ నటన పైన ఆసక్తితో సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఉదయం కాలేజీకి వెళ్ళి, మధ్యాహ్నం నుండి స్టూడియోల వెంట తిరిగేవారు.. అప్పుడే తన పేరును శోభన్ బాబుగా మార్చుకున్నారు.1959లో శోభన్ బాబు తన మొదటి సినిమా.. 'దైవబలం' చేశారు. ఎన్టీయార్ తో కలిసి చేసిన ఈ సినిమా విజయవంతం కాలేదు. దాని తర్వాత నెక్స్ ఏడాదే భక్త శబరి చిత్రంలో మునికుమారుడుగా నటించారు. ఆ సినిమా సక్సెస్ కావడంతో .. సినీ పరిశ్రమకు, తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు శోభన్ బాబు. తర్వాత వచ్చిన చిన్న చిన్న అవకాశాలను సైతం సద్వినియోగం చేసుకుంటూ తెలుగు టాప్ హీరోల్లో ఒకరిగా నిలిచారు. నర్తనశాల, వీరాభిమన్యు, బంగారు పంజరం, మనుషులు మారాలి, దేవాలయం, సంపూర్ణ రామాయణం, బుద్ధిమంతుడు సినిమాలు శోభన్ బాబుకు మంచి పేరును తెచ్చిపెట్టాయి. దేవత, పండంటి కాపురం, కార్తీక దీపం సినిమాలతో శోభన్ బాబు మహిళా ప్రేక్షకులకు ఆరాధ్య కథానాయకుడుగా మారిపోయారు.హీరోగానే కెరీర్ ముగించిన శోభన్ బాబునటభూషణ, సోగ్గాడు, ఆంధ్రా అందగాడు బిరుదులను సొంతం చేసుకున్న శోభన్ బాబు సినీ ఫీల్డ్ లోనూ వెరీ హంబుల్ మ్యాన్ అనే పేరును తెచ్చుకున్నారు. ఎప్పుడూ ఎటువంటి కాంట్రవర్సీలకు పోకుండా?.అందరితోనూ కలిసిపోయే ఆయన సినిమాలకు దూరం అయిన తర్వాత మాత్రం ఎవరికీ కనిపించకుండా? కుటుంబానికే పరిమితమయ్యారు. హీరోగానే తన కెరీర్ ముగించారు. సహాయక పాత్రల జోలికి పోలేదు. సినీ జీవితానికి స్వస్తి చెప్పిన తర్వాత శోభన్ బాబు శేష జీవితాన్ని అందరికీ దూరంగా మద్రాసులో తన సొంత ఇంటిలోనే గడిపారు.

# మంత్రి పదవికి ఇంకా టైముంది

విజయవాడ, మార్చి 19, నాగబాబుకు మంత్రి పదవి ఎప్పుడు? ఉగాదికి ఇస్తారా? లేకుంటే జూన్ లో పదవి ఇస్తారా? లేకుంటే మంత్రివర్గ విస్తరణ సమయంలో పదవి కేటాయిస్తారా? అన్నది ఇప్పుడు చర్చకు దారితీసింది. నాగబాబును క్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు కొద్ది నెలల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నాగబాబు ఏ సభలోను సభ్యుడు కారు. అందుకే ముందుగా ఎమ్మెల్సీ ని చేసి.. ఆపై మంత్రిని చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఎమ్మెల్సీ కావడంతో మంత్రి పదవి ఎప్పుడు ఇస్తారు అన్నది ప్రశ్న.మరోవైపు బిజెపికి ఒక మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ తెరపైకి వస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చారు. సంఖ్యాబలం బట్టి తమకు మరో మంత్రి పదవి ఇవ్వాలని బిజెపి పట్టుబడుతోంది. బిజెపికి ఒకే ఒక మంత్రి పదవి కేటాయించారు. కానీ ఆ పార్టీ నుంచి దాదాపు 8 మంది గెలిచారు. సుజనా చౌదరి తో పాటు విష్ణుకుమార్ రాజు మంత్రి పదవి ఆశిస్తున్నారు. క్యాబినెట్ లో ఉన్నది ఒకే ఒక్క మంత్రి పదవి. అందుకే ఆ పదవి జనసేనకు ఇవ్వాలా? బిజెపికి ఇవ్వాలా? అనే ఆలోచనలో ఉన్నారు చంద్రబాబు.అయితే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలంటే తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలి. అయితే అది ఇప్పుడు ఇస్తారా? కొద్ది కొద్ది రోజులపాటు ఆగిన తర్వాత ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం క్యాబినెట్లో ఉన్న మంత్రులు పదిమంది కొత్తగా గెలిచినవారే. రెండున్నర ఏళ్ల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అప్పట్లో సీనియర్లకు అవకాశం కల్పించి జూనియర్లకు పక్కన పెడతారని కూడా టాక్ నడుస్తోంది. అయితే అంతవరకు మంత్రి పదవి అందని ద్రాక్షగా ఉంటుందన్నది ఒకసారి కొత్త టాక్.నాగబాబు ఇటీవల ఎమ్మెల్సీ అయ్యారు. ఆయన పదవీకాలం ఆరేళ్లు. అందుకే మంత్రివర్గ విస్తరణ వరకు ఆయనకు వెయిట్ చేయిస్తారని తెలుస్తోంది. అప్పట్లో 25 మంది మంత్రుల్లో సగానికి పైగా ఉద్వాసన చెబుతారని.. వారి బదులు సీనియర్లకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఈ లెక్కన నాగబాబు అప్పటివరకు ఆగాల్సిందేనని కూటమి వర్గాలు చెబుతున్నాయి. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# లోకేశ్ కు పార్టీలో భారీ ఇమేజ్

విజయవాడ, మార్చి 19, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఇప్పుడు క్యాడర్ కు ఆశాజనకంగా ఉన్నారు. లోకేశ్ తోనే సాధ్యమవతుందని క్యాడర్ బలంగా నమ్ముతుంది. చంద్రబాబు నాయుడు చట్టాలు, చట్టుబండలంటూ కాలయాపన చేస్తారని, లోకేశ్ మాత్రం గత వైసీపీ ప్రభుత్వంలో తమపై జరిగిన కక్ష సాధింపు చర్యలకు దిగిన దానికి ప్రతీకారం తీర్చుకోవాలంటే నారా లోకేశ్ వల్లనే సాధ్యమవుతుందని గట్టిగా విశ్వసిస్తున్నారు. లోకేశ్ ఏడాదిన్నర పాటు యువగళం పాదయాత్ర జరిపినప్పుడు కూడా క్యాడర్ కు దగ్గరయ్యారని, వారి మనోభావాలను తెలుసుకుని వీలయినంత త్వరగానే క్యాడర్ ను తృప్తి పర్చేందుకు ప్రయత్నిస్తారని చెబుతున్నారు. టీడీపీ సోషల్ మీడియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మే నెలలో కడపలో జరగనున్న మహానాడులో లోకేశ్ కు కీలక బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది. రాజధాని పనులను గత ప్రభుత్వ హయాంలో... గత ప్రభుత్వ హయాంలో అనేక మంది కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారు. ఊళ్లను వదిలి పారిపోయారు. అక్రమ కేసుల్లో ఇరుక్కున్నారు. జైళ్లకు వెళ్లి వచ్చారు. యువగళం పాదయాత్రలోనూ, తర్వాత ప్రతి ఎన్నికల ప్రచార సభలోనూ లోకేశ్ బదులుకు బదులు తీర్చుకుంటానని హెచ్చరించారు. వడ్డీతో సహా చెల్లిస్తామని వార్నింగ్ ఇచ్చారు. రెడ్ బుక్ తయారవతుందని, అందులో జాబితా ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేస్తూ క్యాడర్ ను పోలింగ్ కేంద్రాల వైపునకు వేగంగా నడపగలిగారు. లోకేశ్ వల్ల సాధ్యమవుతుందని క్యాడర్ కూడా నమ్మింది. చంద్రబాబు ఊరుకున్నప్పటికీ లోకేశ్ ఊరుకోరని, తమను వేధించేవారిని వరసగా జైలుకు పంపేందుకు నారా లోకేశ్ వెనుకాడరని క్యాడర్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.చంద్రబాబు నాయుడు ఒకింత ఆలోచన చేస్తారు. రాజకీయంగానే కాకుండా ఆయన ప్రతీకారం వంటి వాటికంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. చంద్రబాబు నాయుడును కూడా గత ప్రభుత్వం వదల్లేదని, అలాంటి వారిని కూటమి ప్రభుత్వం వచ్చి పది నెలలవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని క్యాడర్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఒకరకంగా చంద్రబాబుకు యాంటీగా పోస్టులు పెడుతున్నారు. అదే లోకేశ్ విషయానికి వచ్చే సరికి లోకేశ్ ఖచ్చితంగా తమకు న్యాయం చేస్తారంటూ నమ్ముతున్నారు. అందుకే క్యాడర్ లో రోజురోజుకూ లోకేశ్ కు ఇమేజ్ మరింత పెరుగుతుంది. చంద్రబాబుకు కూడా కావల్సింది అదే కావడంతో టీడీపీ క్యాడర్ లో మరింత ఉత్సాహం కనపడుతుంది.

# గూడూరు రైల్వేస్టేషన్ కు మహర్దశ

నెల్లూరు, మార్చి 19, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కీలకమైన జంక్షన్లలో ఒకటైన గూడూరు రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరు రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయడానికి రైల్వే మంత్రిత్వ శాఖ రూ.49కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులతో స్టేషన్ రూపురేఖల్ని సమూలంగా మారుస్తారు. ప్రయాణీకులకు మెరుగై?న ప్రయాణ అనుభవాన్ని కల్పించడంతో పాటె? తిరుపతి, నెల్లూరు జిల్లా ప్రాంత ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగు పరచడానికి ఉపయోగ పడుతుంది.దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న గూడూరు రైల్వే స్టేషన్ చెన్నైకు సమీపంలో ఉన్న కీలకమైన రైలు జంక్షన్, దక్షిణ కోస్తాలో గూడూరు కీలకమైన రవాణ కూడలిగా ఉంది. ఈ ప్రాంతంలోని కీలక స్టేషన్లను ఆధునీకరించే చర్యల్లో భాగంగా తాజాగా నిధులు కేటాయించారు.రైలు ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడం కోసం ఈ నిధులు మంజూరు చేశారు. గూడూరు ప్రాంతం సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా స్టేషన్ అభివృద్ధి పనులు చేపడతారు.

ప్రాజెక్టులో భాగంగా?

1. గ్రౌండ్ + 2 అంతస్తులతో కూడిన కొత్త స్టేషన్ భవనం నిర్మిస్తారు.
2. 1 నుండి 5 వరకు ప్లాట్‌ఫారమ్‌లపై పూర్తిగా కవర్ ఓవర్ ప్లాట్‌ఫారమ్‌లను నిర్మిస్తారు.
3. తూర్పు నుండి పడమర ప్రవేశ ద్వారం వరకు 12 మీటర్ల వెడల్పు గల రూఫ్ ప్లాజాను స్టేషన్ భవనంతో అనుసంధానిస్తారు.
4. సర్క్యులేటింగ్ ఏరియాకు అభివృద్ధి చేస్తారు.
5. స్టేషన్ భవనాలకు కొత్త రూపురేఖలు కల్పిస్తారు.

విజయవాడ రైల్వే డివిజన్‌లో 21 రైల్వే స్టేషన్‌లను రూ.567.41 కోట్లతో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టినట్టు విజయవాడ డిఆర్ఎం నరేంద్ర పాటిల్ తెలిపారు.

# వెంటాడుతున్న పాపాలు

తిరుపతి, మార్చి 19, సరిగ్గా రెండేళ్ల క్రితం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. ఆరోజే వైసీపీ ఓటమి ఖరారయింది. 2022 జులై లేదా ఆగస్టు నెలలో నలుగురైదుగురితో ఒక కీలక మీటింగ్ .. నాకు సన్నిహితుడైన ఒక అన్న నువ్వు కచ్చితంగా రావాలి అని తీసుకెళ్లాడు.. 2023 మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద చర్చ నడిచింది.. అధికారపార్టీ పరిస్థితి బాగాలేదు అని అందరి అభిప్రాయం.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురు దెబ్బ తగులుతుందని తేల్చి చెప్పారు.. ఆ కీలక నేత మాత్రం సర్లే చూద్దాం అంటూనే అయినా ఏమవుతుందిలే అనేశారు. ఈ మీటింగ్ జరిగిన రెండు నెలల తరువాత ఊహించని అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలోకి వచ్చారు..పశ్చిమ రాయలసీమ మరియు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇద్దరూ నాకు సన్నిహితులే. రాజధాని పనులను సొంత ప్లానింగ్ తోనే... మరోవైపు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రచారం మీద మంచి రిపోర్ట్ అందుతుంది.. మంచి ప్లానింగ్ ,ఓట్ల ఎన్ రోల్ మెంట్ , ప్రతి మండల కేంద్రంలో ఆయన టీమ్ తరుపున మీటింగులు పెట్టడం .. పని బాగుంది.. ఎక్కడ కూడా టీడీపీ పెద్ద స్థాయి నాయకుల మీద ఆధారపడకుండా ఆయన టీమ్ పనిచేసుకుంటూ వెళ్తుంది.. గెలుపుకు ఏమి చేయాలో అది చేస్తున్నారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో వ్యక్తిగత పరిచయం లేదు కానీ ఆయన క్లాస్ మేట్స్ ,మిత్రులు చాలా మంది నాకు ఫ్రెండ్స్ .. మా శంకరన్న ,బి టెక్ రవి ఇ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి క్లాస్ మేట్స్ .. సో రాంగోపాల్ రెడ్డి గురించి బాగా తెలుసు మరో వైపు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చిన్నప్పుడు అంటే తాను చదివేటప్పుడు తెలుసు.. వాళ్ళ మేనబావ నాకు ఇంటర్లో క్లాస్ మేట్.. శ్రీకాంత్ తండ్రి ఈనాడు రామయ్య గురించి కూడా అప్పటి నుంచే తెలుసు.. ఈనాడు రామయ్య దగ్గుబాటి చంద్రబాబు వర్గాల వైరం మధ్య నలిగిపోయి ఏ పదవి పొందలేకపోయారు కానీ జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి.. మా మార్కాపురం కూడా తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కిందికే వస్తుంది.. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా కుటుంబం కీలకంగా పనిచేస్తుంది.. మొదటి ఎమ్మెల్సీ (2007)విఠపు బాలసుబ్రహ్మణ్యం మా తండ్రి కాలేజ్ మేట్స్. 2023 జనవరి వచ్చింది.. అధికార వైసీపీ అభ్యర్థుల ప్రచారం ఎవరికీ అర్థం కాలేదు.. ఒక నియోజకవర్గం పోవటం స్థానిక ఎమ్మెల్యేతో కలసి వంద రెండు వందల మందితో మీటింగ్ పెట్టటం జగన్ కోసం ఓటు వేయండని అడగటం.. ఒక టీమ్ కానీ వార్ రూమ్ కానీ లేకుండా ప్రచారం జరిగింది.. టీడీపీ అభ్యర్థుల గెలుపు జనవరికే నిర్ధారణ అయ్యింది.. అనుకున్నట్లే సరిగ్గా రెండేళ్ల కిందట ఇదే రోజు. 18 మార్చి 2023న కౌంటింగ్ జరిగింది ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మూడు వైసీపీ ఓడిపోయింది. విద్యా శాఖలో ఒక కీలక అధికారి ప్లానింగ్ వలన టీచర్స్ ఎమ్మెల్సీ లు రెండు వైసీపీ గెలిచింది.సరే.. ఎందుకు ఓడిపోయాం అని అంతర్మధనం జరిగిందా అంటే నాకు తెలిసి లేదు... మా ఓటర్లు వేరే ఉన్నారు అని సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముందు అన్నారు.. అది సజ్జల గారి నిజమైన అభిప్రాయం కాకపోవచ్చు.. మీడియాకు ఏదో ఒక సమాధానం చెప్పాలి కాబట్టి ఆమాట అన్నారనిపించింది.. అప్పటి నుంచే పునాదులు... 2023 జనవరి నుంచే వైసీపీ ఓటమికి పునాదులు పడ్డాయి.. అప్పటి నుంచి టీడీపీ ప్రతి స్టెప్ 2024 అసెంబ్లీ ఎన్నికల గెలుపు వైపే పడింది.. వైసీపీ 2023 జనవరిలో మేలుకొని ఉంటే గెలిచినా గెలవకున్నా ఇంత ఘోరమైన ఓటమి పాలయ్యేది కాదు .మొన్న మార్చి రెండో తేదీన టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని ఒక పెళ్ళిలో కలిసి మాట్లాడాను.. నాలుగో తారీఖున కౌంటింగ్ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద ఆయన అభిప్రాయం అడిగాను .. గుంటూరు-కృష్ణా ఇ గోదావరి గ్రాడ్యుయేట్ గెలుస్తాం, ఉత్తరాంధ్ర టీచర్స్ ఓడిపోతాం అని చెప్పారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గోదావరి ఎమ్మెల్సీ ఎన్నికకు, కంచర్ల శ్రీకాంత్ గుంటూరు-కృష్ణా ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంచార్జులుగా పనిచేశారు.. ఉత్తరాంధ్ర టీచర్స్ లో అభ్యర్థి వీరి మాట వినలేదు.. అందుకే ఓడిపోతాం అని ఆయన అంచనా.. ఆయన అంచనాలు నిజమయ్యాయి.. పోలింగ్ రోజున... గుంటూరు-కృష్ణ పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణ్ రావు నాకు ,మా అన్నకు చాలా కాలంగా పరిచయం.. ప్రతి ఎన్నికకు ఆయనకు మేము చేయగల మద్దతు ఇస్తాం.. మొన్న కూడా ఫిబ్రవరి పదిహేనున కలిశాను .. టీడీపీ బలాన్ని తట్టుకోగలమా అనే అనుమానం అందరిలో ఉంది. అనుకున్నట్లే పోలింగ్ రోజు అధికారపార్టీ బలాన్ని చూపించింది.. సార్ ఓడిపోయిన రెండుసార్లు టీడీపీ అభ్యర్థి మీదనే కావటం విశేషం. ఉత్తరాంధ్ర టీచర్స్ ఓటమి ప్రభుత్వానికి టీచర్లు కర్రు కాల్చి వాత పెట్టారు అని నాటి ప్రతిపక్షం విమర్శించింది. ఈ మూడు అంటే టీడీపీ గెలిచిన రెండు గ్రాడ్యుయేట్ , ఓడిపోయిన టీచర్స్ ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వం మీద ప్రజా అభిప్రాయంగా చూడవలసిన అవసరం లేదు. సమర్థులైన నాయకులు.. ప్రభుత్వ పనితీరు అద్భుతంగా ఉంది కాబట్టి గెలిచారనో ప్రభుత్వ పనితీరు బాగాలేదు అందుకే టీచర్స్ ఓడించారనో భావించవలసిన అవసరం లేదు..ఆ స్థాయి అభిప్రాయలు గ్రౌండ్లో ఇంకా ఏర్పడలేదు. టీడీపీ ఎన్నికలను ఎంత సీరియస్ గా తీసుకుంటుంది ఇ ఏ స్థాయిలో ఎన్నికలు చేయగలదో ఈ ఫలితాలు చెబుతాయి.భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఇ కంచర్ల శ్రీకాంత్ రూపంలో మాత్రం టీడీపీకి ఎన్నికలు చేయగలిగిన ఇద్దరు సమర్థమైన నాయకులు దొరికారు ... పూర్వ ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ మూడేళ్ళ నుంచీ కుప్పంలోనే కాపురం ఉంటూ చంద్రబాబు గారి ఎన్నిక కోసం పనిచేశారు.. ఇప్పుడు కూడా అక్కడే ఉంటున్నారు.

# లయోలాకు అటానమస్ రద్దు...

విజయవాడ, మార్చి 19, విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను కృష్ణా యూనివర్శిటీ రద్దు చేసింది. కృష్ణా యూనివర్శిటీ నియమించిన కమిటీ విచారణలో పలు లోపాలను గుర్తించడంతో అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. లయోలా కాలేజీలో అకడమిక్, ఎగ్జామినేషన్స్, ఫైనాన్షియల్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలపై కృష్ణా యూనివర్శిటీ కొద్ది నెలల క్రితం విచారణకు ఆదేశించింది. కమిటీ దర్యాప్తులో పలు ఉల్లంఘనలు గుర్తించారు.యూజీసీ నియమనిబంధనలు ఉల్లంఘించినట్టు తేలడంతో ఆంధ్రా లయోలా కాలేజీ స్వతంత్ర హోదాను రద్దు చేసి కృష్ణా యూనివర్శిటీ అనుబంధ కళాశాలగా పరిగణించనున్నట్టు పేర్కొన్నారు.ఆంధ్రా లయోలా కాలేజీకి సంబంధించిన అకడమిక్, అడ్మినిస్ట్రేషన్, కోర్సులు, ఫీజుల వివరాలు, పరీక్షలకు సంబంధించిన డాక్యుమెంట్స్, సర్టిఫికెట్స్‌లను పది రోజుల్లో యూనివర్శిటీకి అప్పగించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిగిలిన అఫిలియేటెడ్ కాలేజీలతో పాటు విద్యార్థులకు పరీక్షలను నిర్వహించాలని రిజిస్ట్రార్ ఆదేశించారు.విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేయడానికి యూజీసీ నియమ నిబంధనలు పాటించకపోవడం కారణంగా చెబుతున్నా అసలు కారణం మాత్రం కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించ పోవడంగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా లయోలా కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించాలంటూ స్థానికులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇందుకు కాలేజీ యాజమాన్యం నిరాకరిస్తోంది.ఈ వివాదంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయిలో రాజీ కుదిర్చేందుకు ప్రయత్నాలు కూడా చేసింది. సమీపంలో ఉన్న ప్రభుత్వ కాలేజీల్లో కాకుండా ప్రైవేట్ కాలేజీ స్థలంలో వాకింగ్ కోసం పట్టుబడుతున్నారని లయోలా అభ్యంతరం తెలిపింది.నగరం మధ్యలో ఉన్న ఆంధ్రా లయోలా కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతి కోసం వాకర్ సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నాయి. సున్నితమైన ఈ వ్యవహారంలో ప్రభుత్వం నెలల తరబడి ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. నగరం మధ్యలో ఉన్న ఈ కాలేజీ దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది.1950వ దశకంలో మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అవతరించే సమయంలో లయోలా కాలేజీకి అంకురార్పణ జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటైన ఈ విద్య సంస్థ ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. క్యాథలిక్ మైనార్టీ విద్యా సంస్థగా.. జెస్యూట్ మిషనరీల ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న లయోలా అనుబంధ సంస్థల్లో ఆంధ్రా లయోలా కాలేజీ ఒకటి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం మద్రాసు వెళ్లాల్సిన రోజుల్లో విజయవాడ కేంద్రంగా తెలుగు ప్రజల కోసం ఈ కాలేజీని ఏర్పాటు చేశారు. అప్పట్లో విద్య ప్రాధాన్యతను గుర్తించిన విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు, భూస్వాములు ఈ సంస్థకు భూములను సేకరించడానికి సహకరించారు. కాలేజీ నిర్మాణానికి దేశవిదేశాల నుంచి ఎంతోమంది దాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారు.ఒకప్పుడు విజయవాడ నగరానికి దూరంగా ఉన్న లయోలా కాలేజీ పట్టణీకరణ నేపథ్యంలో ప్రస్తుతం విజయవాడ నగరం మధ్యలోకి చేరింది. చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, సాంస్కృతిక కేంద్రాలు ఉన్నాయి. అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం కూడా ఉంది. కాలేజీ ఆవరణలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టళ్లు ఉన్నాయి. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు కూడా హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థినుల భద్రతా కోణంలో కూడా లయోలా వాకర్ల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తోంది.కాలేజీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు కొన్నేళ్లుగా కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేస్తున్నారు. మొదట్లో పదుల సంఖ్యలో ఉన్న వాకర్లు ఇప్పుడు వందల సంఖ్యకు చేరుకున్నారు. కోవిడ్ 19 ప్రబలిన తర్వాత కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేయడంపై కాలేజీ యాజమాన్యం ఆంక్షలు విధించింది.వాకింగ్‌కు అనుమతించకపోవడంతో వాకర్ అసోసియేషన్లు? పోలీసులకు, ప్రభుత్వ శాఖలకు, స్థానిక రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేయడంతో కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతించాలని తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనట్టు లయోలా గతంలో ఆరోపించింది. ఈ క్రమంలో కాలేజీ యాజమాన్యం కళాశాల ప్రాంగణంలోకి ప్రైవేట్ వ్యక్తులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దీంతో వివాదం మొదలైంది. క్రమంగా ఇది కాస్త రాజకీయ రగడగా మారింది.లయోలా కాలేజీ గ్రౌండ్స్‌లోకి వాకర్లను అనుమతించే విషయంలో వివాదం కొనసాగుతుండగానే కాలేజీ వ్యవహారాలపై యూనివర్శిటీకి ఫిర్యాదులు అందాయి. యూజీసీ అనుమతులు పునరుద్దరించక పోవడంతో పాటు పరీక్షల నిర్వహణ, నిధుల దుర్వినియోగం వంటి అభియోగాలపై కృష్ణా యూనివర్శిటీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలో కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

# వైసీపీ నేతల మెడకు లిక్కర్ స్కాం

కడప, మార్చి 19, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ ఎత్తుగడలతో పాటు ప్రత్యర్థులపై పై చేయి సాధించే క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరల్ని అమాంతం పెంచేసింది.సంపూర్ణ మద్య నిషేధంలో భాగమంటూ మద్యం విక్రయాలపై రకరకాల ప్రయోగాలు చేశారు. 2019 చివరిలో కొత్త లిక్కర్ పాలసీని వైసీపీ ప్రవేశపెట్టింది. మద్యం దుకాణాల స్థానంలో ప్రభుత్వమే మద్యం విక్రయించేలా వైన్ షాపుల్ని ఏర్పాటు చేశారు.ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా ఖజానాకు వచ్చే ఆదాయం భారీగా పెరిగింది. అదే సమయంలో మద్యం బ్రాండ్లపై తీవ్ర విమర?శలు వచ్చాయి. పొరుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఏపీలో మద్యం ధరల్ని పెంచేశారు. 2019 మే నెలకు ముందు ఉన్న ధరలతో పోలిస్తే రెండు, మూడు రెట్లు అధికంగా వసూలు చేశారు. ఆ తర్వాత పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం రవాణా అధికం కావడం, నాటుసారా వినియోగం పెరగడంతో విధిలేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాలతో సమానం చేశారు.ధరల్ని కొంత మేర తగ్గించిన మద్యం బ్రాండ్ల మతలబు మాత్రం ఐదేళ్ల పాటు సాగింది. జనం కోరుకునే బ్రాండ్లను కాకుండా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మే బ్రాండ్లను మాత్రమే కొనాల్సిన పరిస్థితి కల్పించారు. బ్రాండ్లతో సంబంధం లేకుండా రూ.150 నుంచి ధరల్ని ఖరారు చేసి మద్యాన్ని విక్రయించారు. దీంతో నాణ్యత లేని మద్యాన్ని కూడా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందనే అక్రోశం ప్రజల్లో పెరిగింది. ఊరు పేరు లేని బ్రాండ్లను ఊరురా విక్రయించడంలో ప్రభుత్వ పెద్దలు వ్యూహాత్మకంగా వ్యవహరించినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది.ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు ప్రభుత్వ సలహాదారు రాజ్ కసిరెడ్డి కనుసన్నల్లో ఈ కొనుగోళ్ల తతంగం నడిచింది. మద్యం విక్రయాలను కేవలం నగదును మాత్రమే అనుమతించడం ద్వారా ఎప్పటికప్పుడు ముడుపులు నేరుగా ప్రభుత్వ పెద్దలకు చేరి ఉంటాయని కూటమి ప్రభుత్వం అనుమానిస్తోంది. ఏపీబేవరేజీస్ కార్పొరేషన్ ఉద్యోగులను విచారించడంతో లిక్కర్ ఇండెంట్ల గుట్టు మాత్రం వీడింది. ఏ రోజు ఏ దుకాణానికి ఏ బ్రాండ్లు వెళ్లాలో కూడా ప్రభుత్వంలో కీలక వ్యక్తులే నిర్ణయించే వారు.మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో రూ.3వేల కోట్ల రుపాయల అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ ముడుపులన్నీ చివరిగా ఓ చోటకు చేరినట్టు సాక్ష్యాధారాలు లభించాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సన్నిహితుడు, ఎంపీ మిథున్ రెడ్డి వరకు చేరాయి. వైసీపీలో కీలకంగా ఉన్న నాయకుల్లో మిథున్ రెడ్డి కూడా ఒకరు. మరోవైపు మద్యం కొనుగోళ్లు, అక్రమాల వ్యవహారంలో వైసీపీ అగ్రనేతలపై కూడా చర్యలు ఉంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. మద్యం ప్రయోజనాలన్నీ అంతిమంగా ఒకే చోటుకు చేరాయని దర్యాప్తు వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల కాకినాడ సీ పోర్టు వ్యవహ?రంలో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా లిక్కర్ సిండికేట్ల అంశాన్ని ప్రస్తావించారు. ఈ కేసుల్లో సాయిరెడ్డి అప్రూవర్‌గా మారుతారనే ప్రచారం కూడా జరుగుతోంది. సాయిరెడ్డి గుట్టు విప్పితే వైసీపీ పెద్దలు చిక్కుల్లో పెడతారని ప్రచారం ఉంది.ఆంధ్రప్రదేశ్ మద్యం కొనుగోళ్లలో అక్రమాలపై సిట్ దర్యాప్తు నేపథ్యంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టను ఆశ్రయించారు. గత ఏడాది సెప్టెంబరు 23న సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిలు ఇవ్వాలని వైకాపా ఎంపీ మిథున్ రెడ్డి.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.కేసులో మధ్యంతర ముందస్తు బెయిలు ఇవ్వాలని కోరుతూ అనుబంద పిటిషన్ సమర్పించారు. మద్యం కుంభకోణం కేసులో తనను చేర్చినట్లు ఇటీవల మీడియా కథనాలు వచ్చా యని ప్రస్తావించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యే కాధికారిగా పనిచేసిన సత్యప్రసాద్ మెజిస్ట్రేట్ ముందు ఇచ్చిన వాంగ్మూలాన్ని సైతం మీడియా ప్రచురించిందని మిథున్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వంలో మద్యం కంపెనీలకు నష్టం, కొన్నింటికి అనుచిత లబ్ది కలిగేలా లావాదేవీలను తానే పర్య వేక్షించినట్లు అందులో ఆరోపించారని, ఇవి నిరాధారమైనవని తెలిపారు. సంబంధిత కోర్టులో మెమో దాఖలు చేసి నిందితులను అరెస్టు చేసేందుకు సీఐడీ చర్యలు

తీసుకుంటోందని, ఈ మెమో కోసం తాను విఫల యత్నం చేశాన, తనను ఎప్పుడైనా అరెస్టు చేసే అవకాశముందన్నారు.ప్రత్యేకాధికారి, వాంగ్మూలంలోని అంశాలు వాస్తవమనుకున్నా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న సెక్షన్లు తనకు వర్తించబోవని తెలి పారు. ఏప్రిల్ వరకు బడ్జెట్ సమావేశాలు ఉన్నం దున సభకు తాను హాజరుకావాల్సి ఉందని తెలి పారు. తన కస్టోడియల్ విచారణ అవసరం లేదని దర్యాప్తునకు సహకరిస్తానని, మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# చర్మం, జుట్టు, గోళ్ళు.. అందం ఆరోగ్యం కోసం ఇవి తినండి



మనలో చాలామంది జుట్టు, చర్మం, గోళ్లు మొదలైన వాటి గురించి తెగ బాధపడుతూ ఉంటారు. జుట్టు ఆరోగ్యంగా పెరగడం లేదని తరచూ జుట్టు రాలిపోతుందని, జుట్టు నిర్జీవంగా మారుతుందని బాధపడతారు. ఇక చర్మం కూడా ఆరోగ్యంగా లేదని ఇబ్బంది పడేవారు లేకపోలేదు. గోళ్ళు కూడా అందంగా పెరగాలని ఆలోచించే వాళ్ళు లేకపోలేదు. అయితే జుట్టు, చర్మం, గోళ్లు ఆరోగ్యం కోసం, అందం కోసం మనం కొన్ని ఆహారాలను తీసుకోవలసిన అవసరం ఉంది. బయోటిన్ నిండిన ఆహారాలతో స్కిన్, జుట్టు, గోళ్ళకు అందం ముఖ్యంగా బయోటిన్ నిండిన ఆహారాలను తీసుకుంటే మన చర్మం జుట్టు బాగా కనిపిస్తాయి. బయోటిన్ బి విటమిన్ గ్రూప్ లో ఒక భాగం. ఇది మన జుట్టు, చర్మం, కళ్ళు, మెదడు, గోర్లు మొదలైన ముఖ్యమైన అవయవాలకు ఎంతో బాగా పనిచేస్తుంది. ఇక చర్మ సౌందర్యం కోసం, జుట్టు ఆరోగ్యం కోసం, అందమైన గోళ్ళ కోసం మనకు ఎంతగానో ఉపయోగపడే పోషకాలతో నిండిన ఆహారాల జాబితాను ప్రస్తుతం తెలుసుకుందాం. వీటిని తింటే చర్మానికి మంచిది గుడ్డు పచ్చ సొనలో బయోటిన్ ఒక అద్భుతమైన మూలంగా ఉంటుంది. బయోటిన్ బలమైన జుట్టుకు, గోళ్ళకు అవసరమైన ప్రోటీన్ ను అందిస్తుంది. గుప్పెడు బాదం పప్పు తింటే మన శరీరానికి కావలసిన మంచి మొత్తంలో బయోటిన్ అందుతుంది. అలాగే చర్మానికి ప్రయోజనం చేకూరుతుంది. దీంతో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా లభిస్తాయి. ఆరోగ్యానికి జుట్టు పెరుగుదలకు ఎంతగానో దోహదం చేస్తాయి. ఆకుకూరలు, చేపలతోనూ మూడు బెనిఫిట్స్ సాల్మన్ చేపలో బయోటిన్ మాత్రమే కాదు ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ ఉంటాయి. ఇవి చర్మానికి, జుట్టుకి కూడా మేలు చేస్తాయి .ఆకుకూరల్లో కూడా పోషకాలు అధికంగా ఉంటాయి. ఆకుకూరలలో బయోటిన్ తో పాటు ఇతర విటమిన్లు కూడా ఉండడం వలన ఇవి ఆరోగ్యకరమైన చర్మం మరియు బలమైన గోళ్ళకు దోహదం చేస్తాయి. కనుక పైన పేర్కొన్న ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకుంటే మీకు మూడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆ ప్రయోజనాలు మీ మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తాయి.

# గర్భధారణ సమయంలో వాంతులు ఎందుకు అవుతాయో తెలుసా..?



గర్భధారణ సమయంలో వాంతులు చాలా సాధారణమైన విషయం. ఇది చాలా మంది గర్భిణీ స్త్రీలకు మొదటి త్రైమాసికంలో (మొదటి 3 నెలలు) వస్తుంది. కొంతమందికి ఇది గర్భం మొత్తం ఉండవచ్చు. వాంతులు రావడానికి కారణాలు: గర్భధారణ సమయంలో, శరీరంలో హార్మోన్ల స్థాయిలు బాగా పెరుగుతాయి. ముఖ్యంగా, ష్ట్రఅఉ (హ్యూమన్ కోరియోనిక్ గోనడోట్రోపిన్) మరియు ఈస్ట్రోజెన్ హార్మోన్ల స్థాయిలు పెరగడం వల్ల వికారం, వాంతులు కలుగుతాయి.గర్భధారణ సమయంలో, జీర్ణవ్యవస్థ నెమ్మదిగా పనిచేస్తుంది. దీనివల్ల ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. వికారం, వాంతులకు దారితీస్తుంది.గర్భధారణ సమయంలో, వాసనలకు సున్నితత్వం పెరుగుతుంది. కొన్ని రకాల వాసనలు వికారం, వాంతులను ప్రేరేపిస్తాయి.గర్భధారణ సమయంలో, ఒత్తిడి మరియు అలసట కూడా వికారం, వాంతులను పెంచుతాయి.ఇది గర్భధారణ సమయంలో చాలా సాధారణం. దీనిలో, ఉదయం సమయంలో వికారం, వాంతులు కలుగుతాయి. ఇది సాధారణంగా మొదటి త్రైమాసికంలో ఎక్కువగా ఉంటుంది. వాంతులను తగ్గించడానికి చిట్కాలు: ఖాళీ కడుపుతో ఉండకుండా, తరచుగా కొద్ది కొద్దిగా ఆహారం తీసుకోండి. ఉదయం నిద్ర లేవగానే టోస్ట్, క్రాకర్స్ వంటి పొడి ఆహారాలు తీసుకోండి. డీహైడ్రేషన్ నివారించడానికి నీరు, జ్యూస్, కొబ్బరి నీరు వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోండి. అల్లం టీ లేదా అల్లం ముక్క నమలడం వల్ల వికారం తగ్గుతుంది.నిమ్మరసం లేదా నిమ్మకాయ వాసన వికారం తగ్గించడానికి సహాయపడుతుంది.వైద్యుల సలహా మేరకు విటమిన్ ః6 సప్లిమెంట్లను తీసుకోవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకోండి, ఒత్తిడిని తగ్గించుకోండి.మసాలా, నూనె ఎక్కువగా ఉన్న ఆహారాలు వికారాన్ని పెంచుతాయి.వాంతులు ఎక్కువగా ఉంటే లేదా డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించండి.

# డార్క్ చాక్లెట్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందా?

చాక్లెట్ అంటే ఇష్టపడని వారుండరు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో ఇష్టంగా తింటారు. దీనిలో కోకో శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది అనేక పోషకాలను కలిగి ఉంటుంది. డార్క్ చాక్లెట్ ఆరోగ్యకరమైన మధుమేహ నివారణ పద్ధతిలో భాగమవుతుందా అనే విషయంపై పరిశోధనలు ఆసక్తికరమైన ఫలితాలను చూపిస్తున్నాయి. ప్రధానంగా ఇందులో ఉన్న ఫ్లేవనాయిడ్స్ అనే సహజ యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ ఇతర పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. డార్క్ చాక్లెట్‌లో ఫ్లేవనోల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలను నష్టం నుండి రక్షిస్తాయి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, డార్క్ చాక్లెట్ ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. అంటే, శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. "ప్రతి రోజూ ఉడకబెట్టిన గుడ్లు తింటున్నారా?" డార్క్ చాక్లెట్ తినే ముందు, కాకో శాతం 70% లేదా అంతకంటే ఎక్కువగా ఉండే చాక్లెట్‌ను ఎంపిక చేయడం అత్యంత ముఖ్యం. ఇతర తీపి పదార్థాలు లేదా అధిక పంచదార కలిగిన చాక్లెట్‌లు డయాబెటిస్‌కు ప్రమాదకరంగా మారతాయి. పరిమిత మోతాదులో డార్క్ చాక్లెట్ తినడం ఆరోగ్యానికి మంచిది. రోజూ 20–30 గ్రాములు (సుమారు 2–3 చిన్న ముక్కలు) తీసుకోవడం మంచి ఫలితాలను అందిస్తుంది. మోతాదుకు మించి తీసుకుంటే అది శరీరానికి చేటు కలిగించవచ్చు. ప్రస్తుత పరిశోధనలు డార్క్ చాక్లెట్ యొక్క మధుమేహ నివారణ గుణాలపై కొంత సానుకూలమైన సంకేతాలను అందిస్తున్నప్పటికీ, దీన్ని చికిత్సా ఆహారంగా సూచించడానికి మరింత విస్తృత పరిశోధన అవసరం.ఆ రోగ్యకరమైన జీవనశైలి మరియు సమతుల్య ఆహారం తీసుకోవడం డయాబెటిస్ నిర్వహణకు చాలా ముఖ్యం.

# బ్లడ్ క్యాన్సర్ ప్రాణాంతకమా?.. ప్రారంభ సంకేతాలు , లక్షణాలు ఇవే!




బ్లడ్ క్యాన్సర్ ఒక ప్రాణాంతక వ్యాధి. ఇది రక్తం , ఎముక మజ్జలో ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ముఖ్యమైన భాగాలను ప్రభావితం చేస్తుంది. బడ్ల క్యాన్సర్ వచ్చినప్పుడు, ఎముక మజ్జ అసారధారమైన తెల్ల రక్త కణాలను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. ఈ కణాలు సాధారణ రక్తకణాల పనితీరును అడ్డుకుంటాయి. దీని వల్ల శరీరం అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం. సరైన సమయంలో చికిత్స అందిస్తే .. ఈ వ్యాధి నుంచి బయటపడే అవకాశం ఉంది. రక్త క్యాన్సర్ వచ్చినప్పుడు, ఎముక మజ్జ అసాధారణమైన తెల్ల రక్త కణాలను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. ఈ కణాలు సాధారణ రక్త కణాల పనితీరును అడ్డుకుంటాయి. దీనివల్ల శరీరం అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించడం చాలా ముఖ్యం. సరైన సమయంలో చికిత్స అందిస్తే, వ్యాధిని నయం చేసే అవకాశం ఉంది. బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు: బ్లడ్ క్యాన్సర్ యొక్క ప్రారంభ లక్షణాలు చాలా సాధారణంగా ఉంటాయి. వీటిని ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలుగా పొరబడే అవకాశం ఉంది. అందుకే, ఈ లక్షణాలను తేలికగా తీసుకోకూడదు. కారణం లేకుండా విపరీతమైన అలసట, నీరసం కలగడం బ్లడ్ క్యాన్సర్ యొక్క ముఖ్య లక్షణం. ఇది సాధారణ అలసటలా కాకుండా, రోజువారీ పనులు చేసుకోవడానికి కూడా శక్తి సరిపోనంతగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనపడటం వల్ల తరచుగా జ్వరం రావడం, ఇన్ఫెక్షన్లు రావడం జరుగుతుంది. మామూలు ఇన్ఫెక్షన్లు కూడా తీవ్రంగా మారవచ్చు. ఎముకలు, కీళ్లలో నొప్పి.. చిన్న గాయాలకే ఎక్కువ రక్తస్రావం అవ్వడం, చర్మంపై కారణం లేకుండా నీలి రంగు మచ్చలు ఏర్పడటం వంటివి రక్త క్యాన్సర్ సంకేతాలు కావచ్చు. ఎముకలు, కీళ్లలో నొప్పి, ముఖ్యంగా రాత్రి వేళల్లో నొప్పి ఎక్కువ అవ్వడం జరుగుతుంది. లింఫ్ నోడ్స్ వాపు రావడం, గడ్డల్లా కనిపించడం. ఇవి నొప్పి లేకుండా కూడా ఉండవచ్చు. ఆహారపు అలవాట్లు మారకుండానే బరువు తగ్గడం. రాత్రి వేళల్లో విపరీతంగా చెమటలు పట్టడం, దుస్తులు తడిసిపోయేలా ఉండటం. కారణం లేకుండా చర్మంపై దురద, దద్దుర్లు రావడం. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. ఇవి బ్లడ్ క్యాన్సర్ కాకుండా ఇతర సమస్యల వల్ల కూడా రావచ్చు. కానీ, నిర్ధారణ చేసుకోవడం ఉత్తమం. బ్లడ్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు: వైద్యులు బ్లడ్ క్యాన్సర్ అనుమానించినప్పుడు, కొన్ని నిర్ధారణ పరీక్షలు చేస్తారు. ఈ పరీక్షలు వ్యాధిని ఖచ్చితంగా గుర్తించడానికి సహాయపడతాయి. వాటిల్లో కంప్లీట్ బ్లడ్ కౌంట్ . ఇది రక్త కణాల సంఖ్యను, రకాలను తెలుసుకోవడానికి చేసే ప్రాథమిక పరీక్ష. అసాధారణ కణాలు ఉంటే ఈ పరీక్షలో తెలుస్తుంది. పెరిఫెరల్ బ్లడ్ స్మియర్ ఇది రక్త కణాలను మైక్రోస్కోప్‌లో పరీక్షించడం. కణాల ఆకారం, పరిమాణం, అసాధారణతలు తెలుస్తాయి. బోన్ మ్యారో ఆస్పిరేషన్ , బయాప్సీ: ఇది ఎముక మజ్జ నుండి నమూనాను తీసి పరీక్షించడం. ఇది బ్లడ్ క్యాన్సర్ నిర్ధారణకు చాలా ముఖ్యమైన పరీక్ష. క్యాన్సర్ కణాలు, వాటి రకం తెలుస్తుంది. అ స్కాన్, స్కాన్ వంటి పరీక్షలు శరీరంలోని ఇతర భాగాలకు వ్యాధి వ్యాప్తి చెందిందా అని తెలుసుకోవడానికి చేస్తారు. లింఫ్ నోడ్ బయాప్సీ. దీనిని లింఫ్ నోడ్స్ వాపు ఉంటే, బయాప్సీ చేసి క్యాన్సర్ కణాలు ఉన్నాయో లేదో పరీక్షిస్తారు. వ్యాధి రకాన్ని, దశను బట్టి చికిత్స ప్రణాళికను వైద్యులు నిర్ణయిస్తారు.బ్లడ్ క్యాన్సర్ చికిత్స: బ్లడ్ క్యాన్సర్ చికిత్స వ్యాధి రకం, దశ, రోగి వయస్సు, ఆరోగ్యం వంటి అంశాల మీద ఆధారపడి ఉంటుంది. చికిత్సల్లో కీమోథెరపీ ఒకటి. ఇది క్యాన్సర్ కణాలను చంపడానికి మందులు వాడతారు. ఇది మాత్రలు లేదా ఇంజెక్షన్ల రూపంలో ఉంటుంది. అధిక శక్తి గల కిరణాలను ఉపయోగించి క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి రేడియేషన్ థెరపీని ఉపయోగిస్తారు. స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్. ఇది ఆరోగ్యకరమైన స్టెమ్ సెల్స్‌ను రోగి శరీరంలోకి ప్రవేశపెడతారు. దీనిని కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ తర్వాత చేస్తారు. టార్గెటెడ్ థెరపీ క్యాన్సర్ కణాల్లోని నిర్దిష్ట లక్ష్యాలను గుర్తించి, వాటిని నాశనం చేసే మందులు వాడతారు. ఇమ్యునోథెరపీశరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, క్యాన్సర్ కణాలతో పోరాడేలా చేస్తారు. చికిత్స తర్వాత, రోగి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి తిరిగి రాకుండా నిరోధించడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వైద్యులు సూచనలు పాటిస్తూ ఉండాలి.

# ఉదయాన్నే గోరు వెచ్చని పసుపు నీళ్లు తాగితే ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు !

భారతీయ సాంప్రదాయంలో మాత్రవే కాకుండా, ఆరోగ్య పరిరక్షణలోనూ ప్రాధాన్యత కలిగిన పదార్థం. భారతీయ వంటకాలలో దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీనిని హల్ది అని కూడా అంటారు.దీనిలో ముఖ్యమైన క్రియాశీల సమ్మేళనం కుర్కుమిన్ . ఇది శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నీళ్లలో పసుపు కలిపి త్రాగడం అనేది ఆయుర్వేదంలో కూడా సాధారణంగా సూచించబడే పద్ధతిగా ఉంది. దీనిని ఉదయం తాగడం ఉత్తమం. రుచి కోసం ఒక స్పూన్ తేనె లేదా నిమ్మరసం చేర్చుకోవచ్చు. ఈ విధానాన్ని అనుసరించడం ద్వారా శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. 1. డిటాక్సిఫికేషన్ నీళ్లలో పసుపు కలిపి త్రాగడం శరీరంలోని విషపదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. కుర్కుమిన్ లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది, శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తుంది. ఇది లివర్ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహకరిస్తుంది. "చలికాలమని బాగా వేడినీళ్ళు స్నానం చేస్తున్నారా?" 2. యాంటీఆక్సిడెంట్లు పసుపులో సహజ యాంటీఆక్సిడెంట్లు, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి శరీరాన్ని రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. పసుపు నీరు తరచుగా త్రాగడం ద్వారా చిన్నపాటి జలుబు, దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి. 3. జీర్ణక్రియ మెరుగుపరచడం నీటిలో పసుపు కలిపి త్రాగడం జీర్ణక్రియను బలపరుస్తుంది. ఇది గ్యాస్, అజీర్ణం, కడుపు మంట వంటి సమస్యలను తగ్గిస్తుంది. పసుపు



కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంపొందించి, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. 4. చర్మ సౌందర్యం పసుపులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మెరుపును అందిస్తాయి. ఇది రక్తాన్ని శుభ్రం చేయడంలో సహాయపడుతుంది, ఫలితంగా మొటిమలు , చర్మ సమస్యలు తగ్గుతాయి. నిత్యం పసుపు నీరు త్రాగడం వల్ల చర్మం ఆరోగ్యవంతంగా మారుతుంది. "ప్రతి రోజూ ఉడకబెట్టిన గుడ్లు తింటున్నారా?" 5. బరువు తగ్గడంలో సహాయపడుతుంది పసుపు నీరు శరీరంలోని కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించి, మెటబాలిజం ను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలని కోరుకునే వారికి ఇది సహజమైన ఉపాయంగా ఉంటుంది. 6. కీళ్ల నొప్పులు తగ్గడం పసుపు యొక్క యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. నీళ్లలో పసుపు కలిపి త్రాగడం ద్వారా ఆర్థరైటిస్ వంటి సమస్యలతో బాధపడేవారు ఉపశమనం పొందగలరు. 7. హృదయ ఆరోగ్యం మెరుగుపరచడం పసుపు రక్తనాళాల శక్తిని పెంపొందించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది రక్తపోటు నియంత్రణకు మరియు హృదయానికి సంబంధించిన సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. " చలికాలంలో నారింజ పండ్లు తింటున్నారా? అయితే ఇవి తెలుసుకోండి!" 8. మెదడు ఆరోగ్యం పసుపు నాడీ వ్యవస్థను రక్షించడంలో సహాయపడుతుంది. ఇది నాడీ కణాలను సంరక్షించి, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. పసుపు నీరు త్రాగడం ఆత్మవిశ్వాసం పెంచడంలో, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. 9. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం పసుపు నీరు త్రాగడం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి సహాయకారి. కుర్కుమిన్ శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. 10. నిద్ర సమస్యలకు పరిష్కారం పసుపు నీరు శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి, నిద్రను మెరుగుపరుస్తుంది. ఇది శరీరానికి నెమ్మదిగా శాంతి కలిగించి, నిద్రలేమి సమస్యలను తగ్గిస్తుంది. అయితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న పసుపు నీటిని ఎక్కువ మోతాదులో తాగకూడదు. కొందరికి పసుపు ఆలర్జీ ఉండవచ్చు, కావున చిన్న మోతాదులో మొదలుపెట్టడం మంచిది. గర్భిణీ మహిళలు, మందులు తీసుకుంటున్నవారు ముందుగా వైద్యుల సలహా తీసుకోవాలి.




# సూపర్ హిట్ సినిమా ఓటీటీలో ఎప్పుడంటే..!




తమిళ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ 'డ్రాగన్' సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్నాడు. లవ్ టుడే సినిమాతో తెలుగులోనూ ఇతడికి గుర్తింపు లభించింది. ఆ గుర్తింపుతో డ్రాగన్ సినిమాను సైతం తెలుగులో విడుదల చేశారు. తమిళ్‌తో పాటు తెలుగులో డ్రాగన్ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. ఈతరం యూత్ ఆడియన్స్‌కి తెగ నచ్చే విధంగా ఈ సినిమా ఉంది అంటూ రివ్యూలు వచ్చాయి. తెలుగులో ఈ సినిమా ఊహించని విధంగా వసూళ్లు రాబట్టినట్లు బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ సినిమాను థియేటర్‌లో చూడని వారు ఓటీటీ స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాలకు ఓటీటీ ద్వారా స్ట్రీమింగ్‌కి డ్రాగన్ సిద్ధం అయ్యాడు. ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ ద్వారా మార్చి 21న ఈ సినిమా స్ట్రీమింగ్ కాబోతుంది. ఈమధ్య కాలంలో థియేట్రికల్ రిలీజ్ కంటే ఓటీటీ ద్వారా స్ట్రీమింగ్ అయినప్పుడు ప్రేక్షకులు ఎక్కువ మంది చూస్తున్నారు. మిలియన్‌ల కొద్ది వ్యూస్‌ను దక్కించుకుంటూ, వందల మిలియన్‌ల వాచ్ అవర్స్‌ను దక్కించుకుంటున్న కంటెంట్ ఓరియంటెడ్ సినిమాల సరసన డ్రాగన్ సినిమా నిలుస్తుందనే విశ్వాసంను ఓటీటీ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న డ్రాగన్‌కి సహజంగానే ఓటీటీ ప్రేక్షకుల్లో అంచనాలు ఉంటాయి. డ్రాగన్ సినిమా స్టూడెంట్ ఎలా ఉండకూడదు, ఎలా ఉండాలి అనే విషయాన్ని చెప్పే విధంగా ఉంది. యూత్‌కి మంచి మెసేజ్‌ను ఇవ్వడంతో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. దాంతో సినిమాకి యూత్ ఆడియన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి కూడా మంచి స్పందన దక్కింది. మరోసారి ఓటీటీ ద్వారా కూడా యూత్ ఆడియన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ డ్రాగన్ సినిమాను ఎంజాయ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. మార్చి 21న మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న డ్రాగన్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసంను మేకర్స్‌తో పాటు నెట్‌ఫ్లిక్స్ టీం మెంబర్స్ సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేస్తున్నారు.

# చిరంజీవి కూల్ గా..ఇంకా ఎన్ని నెలలు?

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తోన్న 'విశ్వంభర' రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ రాని సంగతి తెలిసిందే. ఏప్రిల్, మే, ఆగస్ట్ అంటూ వినిపిస్తుంది. కానీ ఏది క్లారిటీ లేదు. రిలీజ్ విషయంలో చిత్ర బృందం మౌనం వహిస్తోంది. సినిమాకు సంబంధించి సీజీ వర్క్ ఎక్కువగా ఉండటంతో రిలీజ్ విషయంలో స్పష్టత లోపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంత వర్క్ పూర్తయింది. అయితే పూర్తి చేయాల్సిన సీజీ ఇంకా చాలానే ఉంది. సోషియా ఫాంటసీ థ్రిల్లర్ చిత్రం కావడంతో సీజీ వర్క్ హాంకాంగ్ లో కూడా కొంత పని జరుగుతుంది. మేజర్ సన్నివేశాలకు సంబంధించి పనంతా అక్కడే జరుగుతుందని సమాచారం. అలాగే సినిమాలో ఓ ఐటం పాట కూడా ఉందిట. ఆ పాటకి సంబంధించి ఇంకా షూట్ మొదలవ్వలేదు. అందులో ఏ భామ నటించాలి అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు.



తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. శాటిలైట్ రైట్స్ ఇంకా అమ్ముడు పోలేదుట. అలాగే ఓటీటీ రైట్స్ విషయంలో ఇప్పటి వరకూ సంస్థలు ఏవీ ముదుకు రాక పోగా ఇప్పుడిప్పుడే ఆ బిజినెస్ గేట్లు తెరుచుకున్నట్లు వార్తలొస్తున్నాయి. కొన్ని ఓటీటీలు ఇప్పటికే బేరసారాలు మొదలు పెట్టినట్లు సమాచారం. ఓటీటీ డీల్ తర్వాత శాటిలైట్ విషయంలోనూ క్లారిటీ వస్తుంది. అయితే ఇంత వరకూ ఈ సినిమాకి సంబంధించి పెద్దగా బజ్ క్రియేట్ అవ్వలేదు. వావ్ అనిపించే ప్రచార చిత్రాలేవి రిలీజ్ కాలేదు. ఈ నేపథ్యంలోనే ఓటీటీ , శాటిలైట్ విషయంలో కొంత స్థబ్దత ఏర్పడి ఇప్పుడిప్పుడే తొలగిపోతున్నట్లు కనిపిస్తుంది. చిరంజీవి ఈ సినిమాకి సంబంధించి ఇంకా డబ్బింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అయితే ఈ గ్యాప్ లోనే ఆయన కొత్త సినిమా అనీల్ రావిపూడి ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించాలని చూస్తున్నారు.

# జపాన్ లో రిలీజ్ కి ముందే టైగర్ విధ్వంసం!




: జపాన్ మార్కెట్ ని టాలీవుడ్ స్టార్లు ఎలా టార్గెట్ చేసారో చెప్పాల్సిన పనిలేదు. ప్రభాస్, ఎన్టీఆర్, బన్నీ, రామ్ చరణ్ జపాన్ మార్కెట్ కోసం పోటా పోటీగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా జపాన్ మార్కెట్ లో రామ్ చరణ్ -ఎన్టీఆర్ మధ్య పోటీ కనిపిస్తుంది. ఇద్దరు కలిసి నటించిన 'ఆర్ ఆర్ ఆర్' జపాన్ లో గ్రాండ్ విజయం సాధించడంతో? ఆ ఇద్దరికి ఒక్క సినిమాతోనే ఎనలేని గుర్తింపు దక్కిందక్కడ. జపాన్ లో ప్రత్యేకమైన అభిమానులు ఏర్పడ్డారు.

తాజాగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' మొదటి భాగం జపాన్ రిలీజ్ కి రెడీ అయింది. మార్చి 28న చిత్రం జపాన్ లో రిలీజ్ అవుతుంది. దీనిలో భాగంగా తారక్ ప్రచారం కోసం 22న జపాన్ బయల్దేరుతున్నాడు. అక్కడ అభిమానులతో ఇంటరాక్ట్ అవుతారు. ఆ మధ్య లండన్ లో ఓ ఈవెంట్ కి హాజరైన సమయంలో జపాన్ కి రావాలని ప్రత్యేకంగా ఓ అభిమాని ఆహ్వానించారు. ఆ సమయంలో తప్పకుండా వస్తానంటూ తారక్ మాట ఇచ్చారు. 'దేవర' ప్రచారంలో భాగంగా ఇప్పుడు రెండు పనులు పూర్తవుతాయి. ప్రచారంతో పాటు అభిమానుల్ని కలిసినట్లు ఉంటుంది. అయితే ఈ సినిమా అక్కడ రిలీజ్ కి ముందే గత రాత్రి ప్రత్యేక ప్రైవేట్ ప్రివ్యూ షో వేసారు. దీనికి అభిమానుల నుంచి మంచి మద్దతు లభించింది. సినిమాకి ప్రీవ్యూతో పాజిటివ్ టాక్ వచ్చింది. యంగ్ టైగర్ లో మాస్ యాంగిల్ కి అక్కడ అభిమానులు బలంగా కనెక్ట్ అయ్యారు. దీంతో థియేట్రికల్ రిలీజ్ పై అంచనాలు ఒక్కసారిగా తారా స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో దేవర మొదటి భాగంగా జపాన్ లో బ్లాక్ బస్టర్ అందుకుంటుందనే నమ్మకం తెలుగు అభిమానుల్లో రెట్టింపు అయింది. ఈ చిత్రాన్ని మిక్కి లినేని సుధాకర్- కొసరాజు హరి- నందమూరి కళ్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మించిన సంగతి తెలిసిందే. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు.






# అనుష్క 'ఘాటి' – సౌండ్ లేదేంటి?

: సాధారణంగా హీరోయిన్స్ ఒక బిగ్ హిట్ పడితే ఆ తరువాత మరింత స్పీడ్ పెంచుతారు. కానీ అనుష్క బాహుబలి అనంతరం కాస్త స్లో అవ్వడం విశేషం. స్టార్ హీరోల రేంజ్ లో క్రేజ్ ఉన్నా కూడా ఆమె తొందరపడకుండా కంటెంట్ ఉన్న మంచి సినిమాలను సెలెక్ట్ చేసుకుంటోంది. టాలీవుడ్‌లో సూపర్ స్టార్ హీరోయిన్‌గా రాణించిన అనుష్క శెట్టి, తన విభిన్నమైన కథా ఎంపికలతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక కొన్నాళ్లుగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన అనుష్క, 2023లో 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్నారు. ఇక ఆ తర్వాత ఆమె ప్రకటించని సినిమా, 'ఘాటి'. ఈ సినిమా క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'వేదం' టాలీవుడ్‌లో ఓ క్లాసిక్ మూవీగా నిలిచింది. 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇదే కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో అనుష్క నెవ్వర్ బిఫోర్ రోల్ లో నటించబోతున్నారని, ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇక విక్రమ్ ప్రభు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నాడు. తమిళ ఇండస్ట్రీలో మంచి నటుడిగా పేరు తెచ్చుకున్న విక్రమ్ ప్రభు, ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వనున్నాడు. ఇదిలా ఉండగా, ఈ సినిమా విడుదలపై అనేక రకాల రూమర్లు వస్తున్నాయి. మేకర్స్ ఏప్రిల్ 18న సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించినా, ఇప్పటి వరకు ప్రమోషన్లు ప్రారంభించలేదు. దీంతో సినిమా వాయిదా పడే అవకాశముందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి. సాధారణంగా అనుష్క సినిమాలకు ప్రీ రిలీజ్ హైప్ ఉండటం సహజం. కానీ 'ఘాటి' విషయంలో ఇప్పటి వరకు టీజర్, ఒకట్రెండు పోస్టర్లను మినహా ప్రొమోషన్ల జాడ కనిపించకపోవడంతో ఈ అనుమానాలు మరింత బలంగా మారాయి. భారీ అంచనాలున్న ఈ సినిమా విడుదల వాయిదా వేస్తారా లేక మేకర్స్ ఒక్కసారిగా ప్రమోషన్లను స్టార్ట్ చేసి అనుకున్న తేదీకే రిలీజ్ చేస్తారా అన్నది ఆసక్తిగా మారింది. క్రిష్ సినిమాలు సాధారణంగా విజువల్‌గా రిచ్‌గా ఉంటాయి. పీరియాడికల్ సినిమాలు, పవర్‌ఫుల్ ఫిమేల్ లీడ్ క్యారెక్టర్స్‌ను హైలైట్ చేసే విధంగా ఆయన సినిమాలు రూపొందుతాయి. ఇదే ఫార్మాట్‌లో 'ఘాటి' కూడా ఉంటుందని భావిస్తున్నారు. క్రిష్ కూడా ఈ సినిమాతో తప్పనిసరిగా స్ట్రాంగ్ హిట్ అందుకోవాల్సిన అవసరం ఉంది. హరిహర వీరమల్లు ఆలస్యం అవుతుండడంతో ఆయన తప్పుకుని మరి ఈ సినిమా స్టార్ట్ చేశారు. మరి సినిమా హడావుడి ఎప్పుడు స్టార్ట్ అవుతుందో చూడాలి.



# యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయండి.

## మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన యాదవ్వులు.

కమాన్ పూర్, మార్చి 19,)రామగిరి మండలం కల్వచర్ల పరిధిలోని గోకుల్ నగర్ లో యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో కలిసి కల్వచర్ల గ్రామంలో సుమారు 200యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం మరియు ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నాము అని తెలుపుతూ కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్ వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ అర్జీ త్రి జనరల్ మేనేజర్ తో మాట్లాడటం జరిగింది. అలాగే తప్పకుండా యాదవ సోదరుల కోసం మినీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు అనంతరం మంత్రి గారిని యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కొయ్యడ కిష్టయ్య ,ఓర్రే సదయ్య,బనుక అంజయ్య, మేకల ఓదెలు,శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య,కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి పాల్గొన్నారు.

# ఉద్యోగులకు వాహనాల పంపిణీ

హైదరాబాద్ మార్చి 19,నగరానికి చెందిన ముకుంద ఉద్యోగులకు వరాలు అందజేసింది. సంస్థ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 20 మంది ఉద్యోగులకు ద్విచక్ర వాహనాలు, ఇద్దరు ఉద్యోగులకు హై రేంజ్ కారులను అందజేశారు. బేగంపేటలోని కంట్రీ క్లబ్ లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో సంస్థ చైర్మన్ నరసింహారెడ్డి ఎండి నికిత రెడ్డిల చేతుల మీదుగా వాహనాలను అందజేశారు. ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహకంగా ఒక నెల వేతనంతో కూడిన చెక్కులను అందజేశారు. అనంతరం ఉద్యోగులందరికీ సంస్థ యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానించింది. ఉద్యోగులు చైర్మన్ నరసింహారెడ్డి నీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులు లాంటివారని వారిని అన్ని విధాలుగా ఆదుకోవడం లో తమకు ఎంతో ఆనందం ఉంటుందని అన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఉద్యోగులు ఆనందంగా ఆడి పాడారు.

# ముగిసిన విద్యుత్ ఉద్యోగుల క్రీడా పోటీలు

హైదరాబాద్ మార్చి 19,తెలంగాణ ట్రాన్సకో, డిస్కమ్ ఇంటర్ సర్కిల్ ఉమెన్స్ గేమ్స్ మరియు కల్చరల్ కాంపిటీషన్ (పురుషులు, మహిళల) జిల్లా స్థాయి విద్యుత్ ఉద్యోగులు కల్చరల్ ప్రోగ్రామ్స్ ముగిసాయి. మహిళాలు కోసం క్యారం బోర్డ్, చెస్, టేబుల్ టెన్నిస్, స్పోర్ట్స్ టోర్నమెంట్ నాలుగు రోజులు తోపాటు జరిగిన పోటీల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు ఎర్రగడ్డ ప్రభుత్వ తెలంగాణ జెన్కో ఆడిటోరియం లో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీఎండీ మహమ్మద్ ముషరాఫ్ అలీ ఫరూకి, చీఫ్ ఇంజనీర్ చక్రపాణి, సూపర్డెంట్ కరుణాకర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఉద్యోగం తో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. మహిళలకు విద్యుత్ ఉద్యోగులకు ఈ కార్యక్రమలు అటవీడుపు లాంటివి అని, వారానికి ఒక రోజు కేటాయించాలని అన్నారు. 4 రోజుల నుంచి జరుగుతున్న పోటీల్లో, తెలంగాణ రాష్ట్రం నుంచి క్రీడాకారులు హాజరై స్నేహపూరిత వాతావరణంలో ఈ క్రీడలు విజయవంతంగా జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం సీఎండీ మహమ్మద్ ముషరాఫ్ అలీ ఫరూకి ని మహిళ విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం జనరల్ సెక్రటరీ సాయి శ్రీనివాస్ మరియు స్పోర్ట్స్ చైర్మన్ జగన్నాద్ తదితరులు పాల్గోన్నారు.

# అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే బడ్జెట్

హైదరాబాద్ మార్చి 19, రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ... మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది.యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రశంసనీయం. సవాళ్ళపై స్వారీ చేస్తూనే... రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది. అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క, . శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు కి అభినందనలని అన్నారు. .



# బడ్జెట్ ప్రసంగమా ? రాజకీయ ప్రసంగమా ?



హైదరాబాద్ మార్చి 19, దక్షతతో, బాధ్యతగా హామీలు ఇచ్చాం, నెరవేర్చడం మాకు కష్టం కాదు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఒక్క ఏడాది నోరు కట్టుకుంటే అన్ని హామీలు నెరవేరుస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒక మధ్యంతర బడ్జెట్ తో కలిపి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నది మూడో బడ్జెట్. అజ్ఞానం, అనుభవరాహిత్యం, అహంకారం వెరసి తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్న పాలన అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.రెండేళ్ల పాలన పూర్తి కాక ముందే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు .. 2050 తెలంగాణ రైజింగ్ ప్రణాళిక తయారు చేస్తున్నాం అని చెప్పడం హస్యాస్పదంకేసీఆర్ గారి నాయకత్వంలో పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుతో పాలన వికేంద్రీకరించబడిందిపదేళ్ల కేసీఆర్ పాలనలో విధ్వంసం మూలంగానే తెలంగాణ తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ వన్ గా నిలిచిందా ? విద్యారంగం, వైద్యరంగంలో మార్పులు, ప్రాజెక్టుల

### అసెంబ్లీ సాక్షిగా అబద్దాల చిట్టా చదివారు
### పదేళ్ల బీఆర్ఎస్ పాలనా వికాసాన్ని15 నెలల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం చేశారు
### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నిర్మాణం, సాగునీటి సదుపాయం మూలంగా పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచింది వాస్తవం కాదా ? పదేళ్లలో పచ్చబడ్డ తెలంగాణను ఎండబెట్టి చోద్యం చూస్తున్నది కాంగ్రెస్. అద్భుతమైన మిషన్ భగీరథ పథకం అమలై ప్రజలు బిందెలు పట్టుకుని వెళ్లే పరిస్థితి లేకుండా మార్చిన తెలంగాణలో మళ్లీ నీటి ఎద్దడితో బిందెలు పట్టుకుని వెళ్లే మంచినీటి కటకట దుస్థితి తెచ్చింది కాంగ్రెస్. పల్లెప్రగతితో పల్లెలు, పట్టణ ప్రగతితో కళకళలాడిన పల్లెలు, పట్టణాలు నేడు పారిశుధ్యం లోపించి కంపుకొడుతున్నాయి. హరితహారం మొక్కలు నీళ్లు పోసే దిక్కు లేక ఎండిపోతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ఫ్యూ పరిస్థితి తీసుకువచ్చిందని అన్నారు.పారిశుద్ద కార్మికులు, అంగన్వాడీ, ఆశాలు, ప్రభుత్వ ఉద్యోగుల వరకు అన్ని వర్గాలను ఆశల పల్లకిలో ఊరేగించి అధం పాతాళానికి విసిరేసింది కాంగ్రెసని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అని రైతులకు ఆశ చూపి మోసం చేశారు. ఎకరాకు ఏడాదికి రూ.15 వేల రైతుభరోసా అని చెప్పి 15 నెలల పాలనలో రెండు సార్లు ఎగ్గొట్టి రూ.12 వేలకు కుదించి కూడా కనీసం మూడు ఎకరాలు ఉన్న రైతులకు ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు మొదలే పెట్టలేదు .. దానిని అమలు చేస్తున్నాం అని పచ్చి అబద్దాలు చెప్తున్నారు. కౌలు రైతులకు కూడా ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని చెప్పి దాని ఊసెత్తడం లేదు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ బోగస్ అని తేలిపోయింది .. అసలు రాష్ట్రంలో పంటల కొనుగోలు అన్నదే ప్రహసనంగా మారింది. కాంగ్రెస్ 15 నెలల పాలన పాపం ఫలితంగా 450 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విద్యారంగంలో కాంగ్రెస్ 15 నెలల పాలన విధ్వంసం రేపింది .. గురుకుల పాఠశాలలలో 50 మందికి పైగా విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కేసీఆర్ పాలనలో పూర్తయిన పరీక్షల ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందించి మేమే ఇచ్చాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో వెలుగులు మాయమై చీకట్లు అలుముకున్నాయి. కేవలం 15 నెలలలో రూ.లక్ష 58 వేల కోట్లు అప్పులు చేసి ఒక్క పథకం అమలు చేయలేదు .. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. బడ్జెట్ ప్రసంగం నిండా అన్నీ అబద్దాలే వండి వార్చారు. ధ్వంసం, విధ్వంసమే కాంగ్రెస్ రచన .. నవ నిర్మాణాన్ని నరనరాన నింపుకుని పనిచేసిన కేసీఆర్ సర్కార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు.

# నార్సింగిలో విచ్చలవిడిగా రెడీమిక్స్ వాహనాలు రాకపోకలు




మణికొండ, మార్చి 19: గత కొన్ని రోజులుగా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో రెడీమిక్స్ వాహనాలకు నో ఎంట్రీ నిబంధన లేకుండా పోయింది. రాత్రి 10:00 నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు మాత్రమే భారీ వాహనాలను రోడ్లపైకి అనుమతివ్వాలని పోలీసులు నిబంధనలను విధించారు. కానీ నార్సింగి, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెడీమిక్స్ వాహనాలతో పాటు భారీ వాహనాలు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఫలితంగా పలుచోట్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడగా, మరికొన్ని చోట్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇవన్నీ తెలిసిన ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసులు ''మామూలు''గా తీసుకుంటున్నారు. ఫలితంగా వాహనచోదకులు ప్రమాదాలను ఎదుర్కొంటూ ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ వాహనాలను నడుపుకుంటున్నారు.నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ సర్వీస్ రోడ్డులో రెడీమిక్స్ వాహనాలు ఇష్టానుసారంగా నడుపుతున్నారు. అదేవిధంగా గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టి నాగులపల్లి ఔటర్ సర్వీస్ రోడ్డుతో పాటు క్యూసిటీ, మైక్రోసాఫ్ట్ జంక్షన్, టీ గ్రిల్ తదితర ప్రాంతాలలో రెడీమిక్స్ వాహనాలతో పాటు భారీ వాహనాలు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు నడుస్తున్నాయి. ఔటర్ సర్వీస్ రోడ్డుపై అతివేగంగా, అజాగ్రత్తగా మైనర్ డ్రైవర్లతో ఈ వాహనాలను నడుపుతుండడంతో ఎప్పుడు ఇలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని స్థానిక ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఔటర్ సర్వీస్ రోడ్డు నుంచి ఖానాపూర్ గ్రామం వైపు వెళ్లే రహదారిలో గత కొన్నాళ్లుగా ఓ పంచర్ దుకాణం ఏకంగా రహదారిలోనే వాహనాలను నిలిపి పంచర్ చేస్తున్న దృశ్యాలను నిత్యం ట్రాఫిక్ పోలీసులు చూసి ''మామూలు''గా తీసుకుంటున్నారు. దీంతో ఖానాపూర్ వైపు వెళ్లాలంటే ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉంటుంది. ఈ విషయంపై గతంలో నార్సింగి ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నచిన్న ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిపై తమ ప్రతాపాన్ని చూపే ట్రాఫిక్ పోలీసులు పట్టపగలే ఔటర్ సర్వీస్ రోడ్డుపై రెడీమిక్స్ వాహనాలు కుప్పలు కుప్పలుగా తిరుగుతున్న ట్రాఫిక్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సదరు రెడీమిక్స్ ప్లాంట్ల యజమానుల వద్ద నుంచి నెలవారి వసూలు చేస్తుండడంతోనే ఆ వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా కోకాపేట మైక్రో బిల్డింగ్ ఎదురుగా ఓ నిర్మాణ రంగ సంస్థ ఏకంగా రోడ్డుపై కంటైనర్లు ఏర్పాటు చేసుకుని నిర్మాణాలు చేస్తుంటే ట్రాఫిక్ అధికారులు అటుగా చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఈ ప్రాంతంలో వాహనాలు వెళ్తుంటే ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని వాహన చోదకులు అంటున్నారు.

# ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్ల విధింపు వాస్తవమే : కేంద్ర విదేశాంగ మంత్రి



న్యూఢిల్లీ: విదేశాలపై టారిఫ్లు, ఆంక్షల విధింపునకు సంబంధించి కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా ఆ నిర్ణయాలు నిజమేనని చెప్పారు. శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న రైసీనా డైలాగ్ ? 2025లో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ దేశాలపై సుంకాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వాణిజ్య పరిమితులు, టారిఫ్లు, ఆంక్షలు వంటి వాటికి భారత విదేశాంగ విధానంలో చోటుందా..? అని కేంద్ర మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ.. 'మీరు నమ్మినా నమ్మకపోయినా.. సుంకాలు, ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం. ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం. ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం. ఓ దేశం సమగ్ర జాతీయశక్తిగా ఎదిగే పోరాటానికి వ్యాపార, వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారాన్ని అందిస్తాయి. అందుకే వాణిజ్య, వ్యాపార సంబంధాల కోసం దేశాలు పోటీపడుతున్నాయి.' అన్నారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ సంబంధాలను జైశంకర్ ప్రస్తావించారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ సంబంధాల్లో నియంతృత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నానని అన్నారు. నేడు చాలా వరకు విభజన రేఖలు చెరిగిపోయాయని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు. భారత్పై అమెరికా సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చిన నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.భారత్ అత్యధిక స్థాయిలో సుంకాలు విధిస్తోందని ట్రంప్ పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన యూఎస్ కాంగ్రెస్లో మాట్లాడుతూ.. ఏప్రిల్ 2 నుంచి భారత్ సహా పలు దేశాలపై పరస్పర సుంకాలు అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. దీనిపై వెనక్కి తగ్గే అవకాశమే లేదని చెప్పారు.

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం : ధనుంజయ నాయుడు



సూర్యాపేట టౌన్, మార్చి 19 : తెలంగాణ 2025-26 వార్షిక బడ్జెట్ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ను ప్రతిపాదించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ప్రభుత్వం పేర్కొంది.అయితే బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రతి సంవత్సరం బడ్జెట్లో బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. కానీ గత బడ్జెట్లో రూ.9 వేల కోట్లు, ఈ బడ్జెట్లో రూ.11 వేల కోట్లు మాత్రమే ప్రకటించారని, బీసీలకు జరిగిన ఈ అన్యాయనీ పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీలకు రూ.40 వేల కోట్లు, ఎస్టీలకు రూ.17 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం బీసీలకు మాత్రం తీరని అన్యాయం చేసిందని విమర్శించారు.

# అంతరిక్షం నుండి వచ్చిన సునీత విలియమ్స్ త్వరగా కోలుకోవాలని విద్యార్థుల ప్రత్యేక పూజలు

అంతరిక్షం నుండి వచ్చిన సునీత విలియమ్స్ త్వరగా కోలుకోవాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని సరస్వతి దేవాలయంలో పిసిఎన్జిల్స్ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. త్వరగా సునీత విలియమ్స్ త్వరగా కోలుకోవాలని, అలాగే శుక్రవారం రోజు ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ మల్లేష్, డైరెక్టర్ తిరుపతి, ప్రిన్సిపల్ రఘు జీవన్ పూజలను నిర్వహించారు.అలాగే బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణతతో పాటు జిపిఏ సాధించేందుకు కృషి చేయాలని కోరుతూ బుధవారం సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఎంఈఓ మనోరంజని, విద్యార్థులు పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కేఓసీ భూ నిర్వాసితులకు హైకోర్టు తీర్పు ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలి : మచ్చ వెంకటేశ్వర్లు

ఇల్లెందు, మార్చి 19 : కోయగూడెం ఓసీ 2, ఫిట్ -2, 3లో సాగు భూములు కోల్పోయిన గిరిజన నిర్వాసితులకు హైకోర్టు తీర్పు ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ భూ నిర్వాసితుల సంఘం బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన, ధర్నా నిర్వహించింది. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధక్ష, కార్యదర్శులు మచ్చ వెంకటేశ్వర్లు, రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను ఉల్లంఘించి భూసేకరణ చేయడం వల్ల నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.2008 సంవత్సరంలో అటవీ హక్కుల చట్టాన్ని, ప్రభుత్వం పర్యావరణ శాఖ ఇచ్చిన అనుమతిని ఉల్లంఘించి కోయగూడెం ఓసీ 2, ఫిట్ 2, 3 ప్రాజెక్ట్ కోసం 231.94 హెక్టార్ల పోడు సాగు భూములను టేకులపల్లి మండలం లచ్చగూడెం, కోయగూడెం, దంతెలతండా, కొత్తతండా, జేత్యతండా గ్రామాల గిరిజనుల నుంచి బలవంతంగా గుంజుకున్నారని తెలిపారు. న్యాయం కోసం నిర్వాసితులు హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. 2011లో హైకోర్టు నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని ఆదేశించింది. దీంతో జిల్లా రెవెన్యూ, సింగరేణి అధికారులు పునరావాస ప్యాకేజీ నామమాత్రంగా అమలు చేసి భూమికి నష్ట పరిహారం అసలు ఇవ్వలేదన్నారు.భూమి నష్ట పరిహారం కోసం నిర్వాసితులు మళ్లీ కేసు వేయగా హైకోర్టు నిర్వాసితులకు నాలుగు వారాల్లో న్యాయం చేయాలని ఆదేశించిందన్నారు. అయినా నేటికి నష్ట పరిహారం అందలేదన్నారు. వెంటనే హైకోర్టు తీర్పు అమలు చేసి భూమి నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఫోక్సో చట్టంపై బాలికలకు అవగాహన కలిగించాలి



కిర్లంపూడి(విజయ సారధి):ఫోక్సో చట్టంపై యుక్త వయసులో ఉన్న బాలికలకు అవగాహన కలిగించవలసిన అవసరం ఎంతైనా ఉందని పడాల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,కె.శ్రీనివాస్, డి ఆర్ డి ఎ, హ్యూమన్ డెవలప్మెంట్ రిసోర్స్ పర్సన్ యాంకర్ ,జి అనిల్ కుమార్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమైక్య కార్యాలయంలో విఓ నాయకులకు, విఓఏలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం, శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ, వ్యక్తిగత విద్య, ఇది నా తప్పు కాదు, వ్యక్తిగత భద్రతా నియమాలు, ఇంటర్నెట్ సేఫ్టీ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడమే కాకుండా, గ్రామస్థాయిలో తమ పరిధిలో ఉన్న బాలికలకు ఫోక్సో చట్టం పై అవగాహన కలిగించాలని వి ఓ, నాయకులను, విఓఏ లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు, బుల్లియ్య, సత్య ప్రసాద్, లోవరాజు, శాంత, సంధ్య, అధిక సంఖ్యలో విఓ నాయకులు, వి ఓ ఏ లు పాల్గొన్నారు

## కమనీయం కడు రమణీయం

## సుయతీంద్రుల మధ్య ఆరాధన వేడుకలు

బృందావనానికి విశేష పంచామృత అభిషేకం

నిర్వహించిన పీఠాధిపతులు

స్వర్ణ రథంపై సుయతీంద్రుల ప్రతిమను ఉంచి

ప్రకారం చుట్టు ఊరేగించారు



మంత్రాలయం(విజయ సారధి):మంత్రాలయం పవిత్ర పుణ్యక్షేత్రం తుంగభద్ర తీరాన వెలిసినటువంటి శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పూర్వపు పీఠాధిపతి సుయతీంద్రుల ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మధ్య ఆరాధనను పురస్కరించుకొని శ్రీ సుయతీంద్రుల వారికి పంచామృత అభిషేకాలు క్షీరాభిషేకాలు మఠం సాంప్రదాయాల ప్రకారం నిర్వహించారు. అనంతరం నవరత్నాలతో పొదిగినటువంటి బంగారు కవచాలను ఉంచి చూడ చక్కగా అలంకరించారు. బెంగళూరు నుండి వచ్చినటువంటి వివిధ రకాల పూలను బృందావనం పై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్య ఆరాధన పురస్కరించుకుని శ్రీ సుయతీంద్రులకు స్వర్ణ రథోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగానే స్వర్ణ రథోత్సవం పై సుయతీంద్రుల వారి ప్రతిమను ఉంచి పండితుల వేద మంత్రోచ్ఛరణతో, మంగళ వాయిద్యాల నడుమ రాఘవేంద్ర ఆమస్మరణతో ప్రాకారం చుట్టూ ఊరేగించారు. సంస్థాన పూజలలో భాగంగా శ్రీమన్ మూల రామదేవుడికి శ్రీమఠం పీఠాధిపతులు విశేష పూజలు నిర్వహించి కనకాభిషేకం నిర్వహించారు. శ్రీరాములవారికి బంగారు ఆభరణాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మహా మంగళహారతులు గావించారు. ఊంజల్ మండపంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చినటువంటి కళాకారులు సంగీతం భరతనాట్యం కూచిపూడి తదితర కార్యక్రమాలు చేపట్టారు. భరతనాట్యం కూచిపూడి సంగీత కచేరీలు చేసినటువంటి కళాకారులకు శ్రీమఠం పీఠాధిపతులు శేష వస్త్రం ఫలమంత్రాక్షతలు ఇచ్చి ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. పలువురు ప్రముఖులకు శ్రీమఠం పీఠాధిపతుల చేతుల మీదుగా అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు వెంకటేష్ జో షి ఐ పి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

# సాయం చేయడం అదృష్టం!

## ( ఆధ్యాత్మికచింతన )

తిరుమల,మార్చి19 ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు.హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

# సింహాద్రి రాజు పంట కాలువలో అడ్డుకున్న వ్యర్థాలు,వ్యర్థాలు తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్న జల వనరుల శాఖ అధికారులు



కాకినాడ(విజయసారథి): కాకినాడ జిల్లా కిర్లంపూడి పోస్ట్ ఆఫీస్ దగ్గర్లో ఉన్న సింహాద్రి రాజు కాలువకు సంబంధించిన కల్వర్టు కింద సాగు నీరికి పశువుల చెత్త అడ్డంగా ఉండడంతో దానికి తోడు చెడు వ్యర్థాలు రోజుల తరబడి నిల్వ ఉండడంతో దీని ద్వారా చెడు వాసన వెదజల్లుతుంది. దీనిపై స్థానికులు ఎన్నిసార్లు పంచాయతీ, ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకున్న పాపను పోలేదని ఇప్పటికీనీ ఆ వ్యర్థాలతో కూడిన పెంట తుక్కు కల్వర్టు వద్ద నిల్వ ఉండడంతో స్థానికులకు దుర్గంధం వెదజల్లుతున్నది. ఈ కాలువ ద్వారా సాగునీరు పిఠాపురం మండలం రావర్తి, రాయ వర తమూరు గొల్లప్రోలు మండలాలతో పాటు తదితర గ్రామాలకు పరిధిలోని సుమారు 10000 ఎకరాలకు సాగునీరు అందవలన ఉంది. స్థానికులు పశువులు వ్యర్థాలు మరియు కోడి వ్యర్థాలు వేయడంతో సాగునీరు వెళ్లకుండా ఇవి అడ్డు తగులుతున్నాయి. దీనిపై జల వనరుల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరివేక్షణ లేకపోవడంతో ఈ సమస్య ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధించిన కలవట్ల దగ్గర పశువుల పెంట వ్యర్థాలు తొలగించి పూర్తిస్థాయిలో సాగునీరు అందేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆధారిత రైతులతో పాటు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షుడిగా శరకణం రాజబాబు



కిర్లంపూడి (విజయ సారథి)కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన శరకణం రాజబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజబాబు గ్రామంలో ప్రముఖ ఆర్ఎంపి వైద్యులుగా వైద్య సేవలు అందించడమే కాకుండా, భారతీయ జనతా పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.మండల నూతన కమిటీ అధ్యక్షుడు నియామకానికి మంగళవారం మండల కేంద్రమైన కిర్లంపూడి విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బిక్కన విశ్వేశ్వరరావు, జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శులు దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు, గండి కొండలరావు, మట్టా మంగరాజు, కామినేని జయశ్రీ పలువురు బిజెపి నాయకులు సమక్షంలో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ ప్రక్రియలో భాగంగా బుధవారం శరకణం రాజబాబును మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా శరకణం రాజబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జగ్గంపేట నియోజకవర్గం కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు,పలువురు బిజెపి నాయకులు తనపై ఎంతో నమ్మకంతో భారతీయ జనతా పార్టీ కిర్లంపూడి మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని, వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ మండలంలో ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ బోలోపేతానికి మండల బిజెపి నాయకులు సహకారంతో కృషి చేస్తానన్నారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా శరకణం రాజబాబు కృతజ్ఞతలు తెలియజేసారు. ఏకగ్రీవంగా ఎన్నికైనశరకణం రాజబాబును ఈ సందర్భంగా మండలంలోని పలువురు బిజెపి నాయకులు అభినందించారు.

# కూరగాయల వ్యాపారస్తులకు దుకాణాలు నిర్మించాలి




మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండల మంచాల గ్రామం పాత ఊరు సంత మార్కెట్లో కూరగాయల వ్యాపారస్తులకు దుకాణాలు ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న మండల కార్యదర్శి ఎం. రాజులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచాల గ్రామంలో వారంలో ప్రతి గురువారం ఇక్కడ వారపు సంత జరుగుతుంది ఇక్కడ జరిగే సంతలో ప్రజలకు వారి జీవన విధానానికి సరిపోయే కూరగాయలు ఇతర వస్తువుల వ్యాపారం చేసుకోవడానికి సరైన దుకాణాల సముదాయము లేదని దాని కారణంగానే ఇక్కడ వర్షాకాలంలో తీవ్ర అవస్థలు చెందుతూ వ్యాపారాలు చేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రాలయం గ్రామ పంచాయతీకి ప్రతి సంవత్సరం టెండర్ రూపంలో లక్షల్లో ఆదాయం వస్తూ ఉంటుంది. ఈ ఆదాయాన్ని దుకాణ సముదాయాలకు వినియోగించాలని అదేవిధంగా అక్కడ కనీస సౌకర్యాలు అయినటువంటి మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని మంత్రాలయం మండల తహసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న, మండల కార్యదర్శి ఎం. రాజు , పట్టణ నాయకులు జి. మోహన్ ,డి .ఫణీంద్ర ,ఎం.విజయ్ ల ఆధ్వర్యంలో వేరువేరుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.

# మంచినీటి సమస్య పరిష్కరించాలి

మంత్రాలయం(విజయ సారథి);మంత్రాలయం మండలంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అంజిబాబు పెద్దకడబూరు సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి తిక్కన్న డిమాండ్ చేశారు మంత్రాలయం మండలంలోని మాధవరం చెట్నిపల్లి మంత్రాలయం గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్కనే తుంగభద్ర నది ప్రవహిస్తున్నప్పటికీ మాధవరం గ్రామంలో ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు మండలంలోని కళ్ళ దేవ కుంట గ్రామంలో మంచినీటి సమస్య కోసం మహిళలు రోడ్డు ఎక్కిన పరిస్థితి ఉందని తెలిపారు అలాగే మాధవరం గ్రామంలో దళిత కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు సిమెంటు రోడ్లు వేసినప్పటికీ కాలువలు మురుగునీరు అలాగే నిలబడి వ్యాధులు ప్రబలడానికి కారణం అవుతున్నాయని తెలిపారు అలాగే మాధవరం లో ఇండ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని రెండు సెంట్లు స్థలం ఇస్తానని ప్రభుత్వం ప్రకటించిందని ఇంటి స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు కరెంటు చార్జీలు పెరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని కోరారు అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మహిళలకు




ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో ఇస్తామన్న డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని మంచినీటి సమస్య పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం 24వ తేదీన మండల కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి జయరాజు మండల నాయకులు మారెప్ప సురేషు ఇజ్రాయిల్ శ్రీనివాసులు ప్రాణేష్ లక్ష్మన్న ఆంధ్రయ అంజి తదితరులు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబు నాయకత్వం వల్లే ఆశోక్ లేలాండ్ ప్రారంభమైంది..

రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆశోక్ లేలాండ్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి



విజయవాడ/ కర్నూలు(విజయ సారథి):చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడం వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పుంజుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో ఆశోక్ లేలాండ్ ప్లాంట్ ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ లేలాండ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా తొలి విడతలో 600 మందికి, రెండో విడతలో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేలాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉందన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలోని 75 ఎకరాల్లో ఈ ప్లాంట్ విస్తరించి ఉందన్నారు. ఈ ప్లాంటులో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో బస్సులకు బాడీ బిల్డింగ్ చేస్తారని చెప్పారు.

# వైకాపాకు మరో షాక్

ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత

పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన

అమరావతి,మార్చి19:వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం (టిడి) గూటికి వెళ్లనున్నట్లు– తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు– తెలిపారు. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు– వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు– తెలుస్తోంది. శాసనమండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా ఛైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు– చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. ఛైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను ఛైర్మన్ ఆమోదించలేదు. దీనిపై స్పందించిన ఛైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com